## బ్రోకర్ గాళ్ల మాటలు నమ్మవద్దు



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు 16లో..


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 2, మార్చి, 2023 | 16 పేజీలు


## గుండెపోటుకు సీపిఆర్ శ్రీరామ రక్ష




రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు మరో కార్యక్రమ ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. అకస్మాత్తుగా గుండెపోటు వస్తే కార్డియో పల్మనరీ రిసిఫికేషన్(సిపిఆర్)లో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే సోమవారం హైద్రాబాద్‌లో వైద్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిపిఆర్ చేయడం ద్వారా అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వ్యక్తి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో పోలీసులు, మున్సిపల్ కార్మికులు, ఆశా వర్కర్లు, 108 సిబ్బంది, ఎఎన్ఎం, అంగన్‌వాడీ వర్కర్లు, జిమ్‌లలో ఎంపిక చేసిన వారికి శిక్షణ ఇచ్చేందుకు వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయిం చినట్లు అధికారులు పేర్కొంటున్నారు.

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

ఉరుకుల పరుగుల జీవితం. నేటి సమాజంలో మనిషి జీవితం యంత్రంలా తయారైంది. రోజుకు రెండు మూడు రకాల పనులు చేసుకోకపోతే కుటుంబం గడవడం కష్టం. రోజు రోజుకూ పనిభారం పెరుగుతుంది. ప్రస్తుత పరిస్థితులను అధిగమించాలంటే యంత్రంలా పనిచేయక తప్పదు. ఈ నేపథ్యంలోనే మానవులపై ఒత్తిడి పెరుగుతుంది. దీంతో ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కోక తప్పడం లేదు. ప్రధానంగా కరోనా మహమ్మారి

- ఫ్రంట్ లైన్ ఉద్యోగులకు సిపిఆర్‌లో శిక్షణ
- వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయం
- ప్రభుత్వ ఆలోచన హర్షణీయమంటున్న ప్రజలు

వివరాలు 2లో..



## ఆటవికంగా అగ్ని పరీక్ష

- బంజరుపల్లిలో బరితెగించిన కులపెద్దలు
- అక్రమ సంబంధం ఆరోపణలతో ఆటవిక చర్య
- 11 లక్షలు వసూలు చేసిన కులపెద్దలు
- ఎర్రగా కాల్చిన గడ్డపారను పట్టుకోవాలని హుకుం
- తప్పు చేయలేదని గడ్డపారను పట్టుకున్న యువకుడు
- ములుగు పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడి భార్య




2 లో..

**ములుగు, మార్చి 1, ప్రభాతవార్త :** ములుగు జిల్లాకు కూతవేటు దూరంలో ఉన్న బంజరుపల్లిలో ఓ కులానికి చెందిన కులపెద్దలు అమానుషంగా ప్రవర్తించి ఆటవిక చర్యకు పూనుకున్నారు. గ్రామానికి చెందిన ఓ మహిళతో అక్రమ సంబంధం ఉందనే ఫిర్యాదు మేరకు పెద్ద కులపెద్దలు పంచాయతీ నిర్వహించి ఆటవిక చర్యకు పూనుకున్నారు.

### రేవంత్‌రెడ్డి నీకు దమ్ముంటే
## రా చూసుకుందాం

- రాజ్యాంగబద్ధంగానే బిఆర్ఎస్‌లో చేరాను
- భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి



భూపాలపల్లి, మార్చి01, ప్రభాతవార్త : తనపై తన కుటుంబంపై ఆరోపణలు చేస్తున్న రేవంత్‌రెడ్డికి దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి సవాల్ విసిరారు. పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

2లో..

### బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య
## పోటాపోటీ తన్నులాట



2 లో..

- ఇరువర్గాలకు గాయాలు
- లాఠీలకు పని చెప్పిన పోలీసులు
- రణరంగంగా మారిన టేకుమట్ల మండల కేంద్రం

టేకుమట్ల, మార్చి 01, ప్రభాతవార్త ఫిబ్రవరి 28వ తేదిన భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ టేకుమట్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో భూపాలపల్లి శాసనసభ్యులు వెంకటరమణారెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడంతో ఇరు వర్గాలకు మాట మాట పెరిగి ఒకరి కంటే ఒకరు వ్యతిరేక నినాదాలు చేసుకున్నారు. ఇరు పార్టీల నాయకులు ఒకరి పైన ఒకరు దూషణలు చేసుకుంటూ కర్రలతో దాడి చేసుకుంటూ, తోపులాడుతూ మండల కేంద్రంలో రెండు గంటలపాటు ఉద్రిక్తత వాతావరణాన్ని నెలకొల్పారు.

# అకస్మాత్తుగా గుండె పోటు వస్తే అధిగమించేందుకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

వ్యాపించినప్పటి నుండి ఆరోగ్య సమస్యలు అధికమయ్యాయి. ముఖ్యంగా గుండెపోటు సమస్య తీవ్రమైంది. మామూలుగా గుండెపోటు అనేది కార్డియో వాసు ్కులర్ సమస్య. ఈ సమస్యతో ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారు. గుండెపోటు రాకుండా ఉండాలంటే ఆరోగ్యంపై శ్రద్ద చూపాల్సిన అవసరం ఉంది. తక్కువ వయస్సు ఉన్న వారు కూడా ఈ మధ్య కాలంలో గుండెపోటుకు గురవుతున్నారు. ఛాతీలో విపరీతమైన నొప్పి ఉంటే వెంటనే డాక్టర్లను సంప్రదించాలి. గుండెపోటు వచ్చే ముందు ఛాతీలో విపరీతమైన నొప్పితో పాటు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడుతుంది. శరీరంలో తీవ్రమైన అలసట కలుగుతుంది. గుండెపోటు అనేది గుండె యొక్క కండరాలకు రక్తం వెళ్లకుండా నిలుపుదల చేస్తుంది. హై బీపీ, హైపర్ టెన్షన్ ఉండడంతో గుండెపోటు వచ్చే అవకాశం ఉంటుంది. అంతే కాకుండా హై బీపీతో పాటు షుగర్ వ్యాధి ఉండి షుగర్ లెవల్స్ అప్ అండ్ డౌన్ అయితే కూడా గుండెపోటు వచ్చే అవకాశం ఉంటుందని డాక్టర్లు పేర్కొంటున్నారు. డిప్రెషన్‌తో భాదపడే వారు కూడా కొన్ని సందరా ్భల్లో హార్ట్ ఎటాక్‌కు గురవుతుంటారు. పలు రకాల అనారోగ్య సమస్యలతో భాదపడే వారు నడుస్తూ ప్రయాణిస్తూ మాట్లాడుతూ గుండెపోటుకు గురవుతున్నారు. ఇగీవల కాలంలో రాష్ట్రంలో పలుచోట్ల ఈ రకమైన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై వైద్య ఆరోగ్యశాఖ కార్యాచరణ ప్రణాళికను రూపొందించే పనుల్లో నిమగ్నమైంది. ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య తెలంగాణ దిశగా ఎన్నో కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు మరో కార్యక్రమ ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. అకస్మాత్తుగా గుండెపోటు వస్తే కార్డియో పల్మనరీ రిసిఫికేషన్(సిపిఆర్)లో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అందులో బాగంగానే సోమవారం హైద్రాబాద్‌లో వైద్య సిబ ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిపిఆర్ చేయడం ద్వారా అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వ్యక్తి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో పోలీసులు, మున్సిపల్ కార్మికులు, ఆశా వర్కర్లు, 108 సిబ్బంది, ఎఎన్ఎం, అంగన్‌వాడీ వర్కర్లు, జిమ్‌లలో ఎంపిక చేసిన వారికి శిక్షణ ఇచ్చేందుకు వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయించినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలోనే శిక్షణ కార్యక్రమాని ్ని ప్రారంభించారు. వైద్య అధికారులు శిక్షణ తీసుకున్న అనంతరం మండల స్థాయిలో ఫ్రంట్ లైన్ ఉద్యోగులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఆకస్మిక గుండెపోటు సంఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో వారి ప్రాణాలను కాపాడేందుకు సిపిఆర్‌లో శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయించినట్లు ప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అంటున్నారు. అకస్మాత్తుగా ఛాతీలో నొప్పి వచ్చి అక్కడే పడిపోతే సమీపంలో ఉన్న వారు రెండు చేతులతో ఛాతీపై బలంగా నొక్కాలి. అనంతరం రెండు ముక్కు రంధ్రాలు మూసి నోట్లోకి గట్టిగా గాలి ఊదాలి. ఈ విధంగా మూడు, నాలుగు సార్లు చేయడమే సిపిఆర్ అంటారు. ఇలా చేస్తే తిరిగి గుండె కొట్టుకునే అవకాశం ఉంటుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. అందుకే శిక్షణ అమలుకు ఇచ్చేందుకు చర్యలు చేపట్టారు. సడెన్ కార్డియాక్ అరెస్టుకు గురైన వారికి సిపిఆర్ ఎలా చేయాలో తెలియనందున ఫ్రంట్ లైన్ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు వైద్య ఆరోగ్య శాఖ ముందుకు వచ్చింది. ప్రతి ఒక్కరు పది కాలాల పాటు ఆరోగ్యంగా, కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భావిస్తారు. ఈ నేపథ్యంలో అకస్మాత్తుగా గుండె పోటుకు గురై వారి ప్రాణాలు కాపాడేందుకు సిపిఆర్ ఎంతగానో దోహదపడనున్నందున ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతి ఒక్కరు స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పోటాపోటీ తన్నులాట

(మొదటి పేజీ తరువాయి..)

బిఆర్‌ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలందరూ ఒకరి పార్టీ పై ఒకరు వ్యతిరేక నినాదాలు చేస్తూ, మండల కేంద్రంలో నువ్వా నేనా అనే పోటా పోటీగా తలపడి చేయడంతో స్థానిక ఏఎస్‌ఐలు అమరేందర్‌రెడ్డి, ఎండి ఇంతియుద్దీన్ ఇద్దరూ తమ పోలీసు బలగాలతో రంగ ప్రవేశం ఏసి ఇరు పార్టీలకు రెండు గంటల పాటు సర్ధి చెప్పినప్పటికిని ఇరుపార్టీల నాయకులు సస్యమేరా అంటూ పోలీసులను సైతం ఇబ్బంది చేస్తున్న క్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది చిట్యాల సిఐ పులి వెంకట్ కు ఇక్కడ జరుగుతున్న సమాచారాన్ని చేరవేశారు. సమాచారం అందుకున్న సీఐ వెంకట్, మొగుళ్ళపల్లి ఎస్సై శ్రీధర్‌తో పోలీస్ సిబ్బంది రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాల పార్టీల చెందిన నాయకులను చెదరగొట్టడం కోసం లాఠీలకు పని చెప్పారు. సిఐ వెంకట్ రంగ ప్రవేశం చేసి ఇరు పార్టీల నాయకులను పోలీస్ స్టేషన్ తరలించి, రోడ్లపై ఉన్న కార్యకర్తలను తక్షణమే వెళ్ళిపోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఇట్టి విషయం పై భారత రాష్ట్ర సమితీ పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకరిపై ఒకరు పిటిషన్లు సమర్పించినట్టు ఏఎస్‌లు పార్టీ, కాంగ్రెస్ పార్టీల మధ్య పోటాపోటీగా నినాదాలతో నిరసనలతో టేకుమట్ల మండల కేంద్రంలో రెండు గంటల పాటు జరిగిన రణరంగంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు సంగి రవి, అంకుషాపూర్ మాజీ ఎంపిటిసి సభ్యులు మంద రవీందర్‌లకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్‌లకు గాయాలయ్యాయి. ఇట్టి విషయంలో ఇరువర్గాలను మండల కేంద్రం నుంచి వెళ్లిపోవాల్సిందిగా ఆదేశాలు జారి చేశారు. గాయాలను కార్యకర్తలను ఇరుపార్టీల నాయకులు సందర్శించి సంఘటనకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.



# ఆటవికంగా అగ్ని పరీక్ష

(మొదటి పేజీ తరువాయి..)




తప్పు చేయకుంటే ఏకంగా ఎర్రగా కాలిన గడ్డపారను పట్టుకుని తన నిర్ధోశిత్వాన్ని నిరూపించు కోవాలని హుకుం జారీ చేశారు. ఏ తప్పు చేయని తాను అందుకు సిద్ధమేనని ఎర్రగా కాలిన గడ్డపారను పట్టుకుని తన నిర్ధోశిత్వం నిరూపించు కున్నారు. అంతటితో ఆగక రూ. 11 లక్షలు వసూలు చేశారు. ఇదంతా గత కొద్ది రోజుల క్రితం జరుగగా బాధితుడి భార్య పోలీసులకిచ్చిన ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చింది. వివరాలలోకి వెళితే.., ములుగు మండలంలోని ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న బంజరుపల్లి (ప్రస్తుతం గ్రామపంచాయతీ) గ్రామానికి చెందిన జగన్నాథం గంగాధర్ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన మరో మహిళతో వివాహేతర సంబంధం ఉందని గ్రామపెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించారు. ఈ పంచాయతీ గత మూడు నెలలుగా సాగుతుండగా పరిష్కారానికి రాలేదు. సదరు వ్యక్తి తాను తప్పు చేయలేదని ఎంత మొత్తుకున్న గ్రామానికి చెందిన కులపెద్దలు వినలేదు. నీవు తప్పు చేయకుంటే కులం కట్టుబాటు ప్రకారం మేము పెట్టిన పరీక్షకు సిద్ధమై నీ నిర్ధోశిత్వాన్ని నిరూపించుకోవాలని తీర్పు చెప్పారు. అలాగే కొంత డబ్బును కూడా చెల్లించాలని హుకుం జారీ చేశారు. విధిలేని పరిస్థితిలో ఏం చేసేది లేక అందుకు తాను సిద్ధమేనని చెప్పడంతో కులపెద్దలు బుధవారం ఉదయాన్నే లక్నవరం సరస్సు వద్దకెళ్లి పిడకలతో మంట ఏర్పాటు చేసి అందులో గడ్డపార ఉంచి ఎర్రగా కాల్చారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి స్నానం చేసి వచ్చి దాని చుట్టు తిరుగుతూ నేను ఏ తప్పు చేయలేదని అంటూ నిప్పులలో ఎర్రగా కాలుతున్న గడ్డపారను చేతులతో పట్టుకుని నిప్పుల నుండి బయటకు తీశాడు. ఆ తరువాత తిరిగి అదే చెరువులోకి వెళ్లి తిరిగి మరో స్నానం చేసి వచ్చాడు. నిర్ధోశిత్వాన్ని నిరూపించుకున్నప్పటికీ సదరు వ్యక్తిని రూ. 11 లక్షలు నగదును కుల కట్టుబాట్ల ప్రకారం చెల్లించాలని కులపెద్దలు తీర్పునిచ్చి వసూలు చేశారు. కులపెద్దల వేధింపులు భరించలేక జగన్నాథం గంగాధర్ భార్య ములుగు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉంటే జగన్నాథం గంగాధరే త్రాగొచ్చి తనపై తప్పుడు ఆరోపణలు చేశారు. తాను గడ్డపార దుస్సుతానని పెద్దమనుషులపై ఒత్తిడి తెచ్చాడని, దీనితో కుల కట్టుబాట్ల ప్రకారం ఆన్‌లైన 950 పిడకలను తెప్పించి ఈ నెల 25 న లక్నవరం చెరువు సమీపంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు కొంత మంది చెబుతున్నారు.

# మానిక్‌రావ్ థాక్రేకు కాంగ్రెస్ నాయకుల సన్మానం

గూడూరు, మార్చి 1, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ ్యవహారాల ఇంచార్జి మానిక్‌రావుథాక్రేను గూడూరు మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం రాత్రి కలిసి సన్మానించారు. మానిక్‌రావుథా క్రే బుధవారం రాత్రి గూడూరు మీదుగా ములుగు జిల్లా కేంద్రానికి రోడ్డు మార్గాన వెళుతున్నట్లు తెలుసుకున్న స్థానిక ఆ పార్టీ నాయకులు గూడూరు బ్లాక్, మండల అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామిల ఆధ్వర్యంలో రోడ్డుపై వేచి ఉన్నారు. థాక్రే వాహన కానా ్వయ్ గూడూరు సెంటర్‌కు రాగనే స్వాగతం పలికిన నాయకులు ఆయనను కలిసి పరిచయం చేసుకున్నారు. రాహుల్‌గాంధీ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినదించారు. ఈ సందర్భంగా థా క్రేను శాలువాతో సన్మానించారు. స్థానిక నాయకులతో కొద్దిసేపు మాట్లాడిన థాక్రే అక్కడి నుండి ములుగు వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల అధ్యక్షులతో పాటు మండల కార్యదర్శి శ్రీపాల్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, చంటి స్వామి, యాకుబ్‌పాషా, యాకాంబ్రం, రసూల్, కన్నెబోయిన వెంకన్న,యాకయ్య, శ్రీనివాస్ తదితర నాయకులు ఉన్నారు.



# నాడు వైభవంగా నేడు నామమాత్రంగా

## నేడు శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో కళ్యాణం

## దాతల కోసం ఎదుపు చూపులు

## బిల్ట్ మూతపడటంతో కుంటుపడుతున్న ఆలయాలు

మంగపేట మార్చి01, ప్రభాతవార్త

నాడు ఆఆలయంలో ప్రతీ పండుగను, ప్రతీ వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించే ఆఆలయ కమిటీ నేడు దాతల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో ఆఆలయంలో ఏఉత్సవాలు చేసినా మండలంలోని ప్రజలందనీ పిలిచి అన్నధానం నిర్వహించే వారు ఆఆలయ ప్రాంగన ప్రదేశం అంతా భక్తులతో కిటకిటలాడేది నేడు దాతల ఎవరు ముందుకు వస్తారా అసలు కనీసం వర్షికోత్సవమైనా చేయగలుగుతామా అనే మిమాంసలో ఉండగా కొందరు భక్తులు ముందుకు రావడంతో పనులు ప్రారంభించారు. నేడు శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో కళ్యాణం జరగనుంది. దీనికి ఆలయ కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బిల్ట్ మూత పడటంతో గ్రామంలోని అన్ని ఆలయాలు ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నాయి. కమలాపురం బిల్ట్ కాలనీలో నేడు అంగరంగ వైభవంగా శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణం జరగనుంది. ఉదయం 6గంటలకు సుప్రభాత సేవ, 7గంటలకు ప్రభోదకి, 7.30విష్వక్షేన ఆరాధన, స్వస్తి పుణ్యాహ వచనము, పంచ కలస్థాపన, పంచామృతాలతో స్వామివారికి అభిషేకం, ఉదయం 10గంటలకు శ్రీపద్మావతి–అలివేలుమంగ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం జరగనుందని ఆలయ పూజారులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై దేవుని కృపకు పాత్రులు కాగలరని కోరారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈకార్యక్రమానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. పూజారులు ప్రతాపురం శ్రీనివాసా చార్యులు, వంశీకుమారా చార్యులు, కలకోట గోపాలాచార్యులు ఆధ్వర్యంలో ఈకళ్యాణం జరగనుంది.

# అధికారులతో సమిక్షా సమావేశం

## త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

మంగపేట మార్చి01, ప్రభాతవార్త

ఎండాకాలం సమీపిస్తున్న సమయంలో గ్రామాల్లో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా చూడాలని, పల్లె ప్రకృతి వనాలకు నీటి సౌకర్యం ఉంచాలని తెలిపారు. మంగపేట మండలంలోని ఎంపీడిఓ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి తుల రవి ఆధ్యక్షతన, ఎంపీడిఓ పీ.శ్రీనివాస్ అధ్యక్షతన ఫీడర్ దానల్, ఫీల్డ్ దానల్, త్రాగు నీరు, ఇంటి పన్నులు, తెలంగాణా క్రీడా ప్రాంగణాలు, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, కంటి వెలుగు కార్యక్రమంపై సమిక్షా సమావేశాన్ని సంబందిత అధికారులతో బుధవారం నిర్వహించారు. ఈసమావేశంలో మండల ప్రత్యేకాధికారి తల రవి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్‌లు మంగపేట మండలంలోని తిమ్మంపేట, బ్రాహ్మణపల్లి హైస్కూల్‌కి వెళ్ళి అక్కడ వసతులు, సౌకర్యాలు పదవ తరగతి విద్యార్థులకు పౌషికాహారం ఏవిధంగా అందిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తెలుపాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క ంటి వెలుగు కార్యక్రమం రాజుపేట, బ్రాహ్మణపల్లిలో ఏవిధంగా జరుగుతుంతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంగపేట మండలంలో ప్రభుత్వ కార్యక్రమాలు ఏవిధంగా అమలవుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. మల్లూరు గ్రామ పంచాయితీలో ఉపాధిహామీ పనులను పరిశీలించారు. ఎండాకాలం ప్రారంభం కావడంతో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండాలని ఇంటి పన్నులు ఈనెల 4వ తేది వరకు వంద శాతం పూర్తి చేయాలని గ్రామ పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న తెలంగాణా క్రీడా ప్రాంగణాలను త్వరిత గతిన పూర్తి చేయాలని గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని తగు సూచనలు జారీ చేశారు. ఈసమావేశానికి అసిస్టెంట్ ఇంజనీర్ మిషన్ భగీరథ పీ.యాకయ్య, సబ్ ఇంజనీర్ విద్యుత్ శాఖ రమేష్, ఏపీఓ చరణ్‌రాజ్, టెక్నికల్ అస్టెంట్స్, ఫీల్డ్ అస్టెంట్స్, పంచాయితీ కార్యదర్శులు తదితరులు హాజరయ్యారు.

# కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

జఫర్‌గడ్, మార్చి1 ప్రభాతవార్త : కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను తీర్చిదిద్దుతుందని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎంఏ ఎంబి నిధులు, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి రూ.32.88లక్షల అంచనా వ్యయం తో చేపట్టిన మౌళిక వసతుల అభివృద్ధిపనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ



తమ్మడపల్లి జి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో రూ.26.36లక్షల అంచనా వ్యయం తో చేపట్టిన వసతుల అభివృద్ధి పనులను ఒక పండుగ వాతావరణంలో లాంఛనంగా ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. సర్కార్ బడులు సమూలంగా మార్పు చేయాలన్న సంకల్పంతో రాష్ట్రప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. కార్యక్రమం ద్వారా శిదిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవ్వడానికి అదేవిధంగా అన్నిరకాల వసతుల కల్పనకు అవకాశంఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్ తరగతి గదిలోనే నిర్ణయించబడు తుందని, నేటి బాలలే రేపటి భావిభారత పౌరులు అవుతారని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీటీసీ శివయ్య, మార్కెట్ డైరెక్టర్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# దళితుల అభివృద్ధికే దళితబంధు

బచ్చన్నపేట్, మార్చి1 ప్రభాతవార్త : దళితుల అభివృద్ధికోసం దళిత బంధు అనే మహత్తర పథకాన్ని ప్రవేశపెట్టి అమలుచేసిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. బుధవారం లింగంపల్లి గ్రామంలోని దళితబంధు లబ్ధిదారుడు బొడ్డుకిష్టయ్య నిర్మించుకున్న బ్రాయిలర్ కోళ్లషెడ్‌ను రైతు సమన్వయ సమితి



జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డితోకలిసి ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి ప్రారంభించారు. సీఎంకేసీఆర్ ప్రవేశపెట్టిన ఈపథకం దళితులను ధనవంతులుగా చేసే పథకం అని, దేశానికి ఆదర్శమైనదని ఎమ్మెల్యేపేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు డీఏవో వినోద్, ఎంపీడీవో రఘురామకృష్ణ, ఈడీ వెంకన్న, అంజయ్య, మండల అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి, సర్పంచ్ మల్లేశం, ఉపసర్పంచ్ భాస్కర్, ఎంపీటీసీ లతశ్రీ తిరుపతి, బచ్చన్నపేట సర్పంచ్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సాధారణ సమావేశం



కొడకండ్ల, మార్చి1 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ సాధారణ సమావేశం బుధవారం సర్పంచ్ పసునూరి మధుసూదనన అధ్యక్షతన నిర్వహించారు. స్థానిక సర్పంచ్ మధుసూదన్ మాట్లాడుతూ మండలకేంద్రంలో నాలుగు లేన్ల డివైడర్లతో సెంట్రల్ లైటింగ్ మంజూరు చేసినందుకు, సీసీరోడ్లు, డ్రైనేజీ, మెటల్‌రోడ్లకు నిధులు కేటాయించినందుకు రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు గ్రామపంచాయతీ తరుపున ధన్యవాదాలు తెలియచేశారు. రెండునెలల్లో నూతన గ్రామపంచాయతీ, లైబ్రరీ భవనం మంత్రి చేతులమీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఎండాకాలం సందర్భంగా నీరు పొదుపుగా వాడుకుని వృధాగా పోకుండా చూసుకోవాలని ఇంటిపన్నులు నల్లాపన్నులు సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, కార్యదర్శి గంటా శ్రీను పాల్గొన్నారు.

## మరుగుదొడ్లు శుభ్రం చేసిన ఎమ్మెల్యే..!

బచ్చన్నపేట, మార్చి1 ప్రభాతవార్త : జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మరుగుదొడ్లను శుభ్రం చేశారు. మన ఊరు మనబడి లో భాగంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి బచ్చన్నపేట మండలం లింగంపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే పాఠశాలలో బాత్రూంలు అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించారు. దీంతో ప్రధానోపాధ్యాయులు, అధికారులపై ఆగ్రహం



వ్యక్తంచేశారు. అనంతరం చీపురుపట్టి ఆయనే స్వయంగా వాటిని శుభ్రం చేశారు.

# ఈనెల 15న రాజధానుల ముట్టడిని జయప్రదం చేయాలి

**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ**

గోవిందరావుపేట ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ పోరులో భాగంగా ఈనెల 15న రాజధానుల ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పసర గ్రామంలో ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో మహా జన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా ఇన్చార్జి ఇరుగు పైడి మాదిగ, అధ్యక్షతన జిలాల ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి మంద కృషణ మాదిగ ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ మొదలైన సుదీర్ఘ కాలం తర్వాత వర్గీకరణను సమర్ధించిన మొట్టమొదటిగా ఉమ్మడి రాష్ట్ర పార్టీగా తీర్మానం చేసింది బీజేపీ పార్టీ అని అన్నారు. 1992 నుండి జరిగిన ప్రతి అసెంబ్లీ పార్లమెంట్‌లో వర్గీకరణకు కట్టుబడి ఉన్నట్లు సమస్యను పరిష్కరిస్తామని బిజెపి పార్టీ మేనిఫెస్టోలో పెట్టిందని అన్నారు. అప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న యూపీఏ ప్రభుత్వానికి ప్రతి పక్ష పార్టీగా మద్దతు ఇస్తామని బిజెపి లేఖ రాసిందని గుర్తు చేవారు. బిజెపి పార్టీ అధికారులకు వసేత 100 రోజులలో వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చి మోసం చేసిందని అన్నారు. కానీ అధికారంలోకి వచ్చాక నరేంద్ర మోడీ ప్రభుత్వం తమకు కావలసిన బిల్లులన్నీ పాస్ చేసుకుంటూ ఉఆన్నరు. కానీ ఎస్సీ వర్గీకరణ బిల్లులు




మూలకు నెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్గీకరణ విషయంలో నమ్మక ద్రోహానికి పాల్పడితే బిజెపి పార్టీని వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేయకపోతే రానున్న రోజులలో మాదిగ, మాదిగ ఉపకులాలు బిజెపి పార్టీని బొంద పెడదామని హెచ్చరించారు. బిజెపి పార్టీ వైఖరికి నిరసనగా ఈనెల 15వ తారీకున రెండు తెలుగు రాష్ట్రాల రాజధానులను దిగ్బంధం చేస్తామని రాజధానుల దిగ్బంధానికి విజయవంతం చేయడానికి సంగ్రామ పాదయాత్రలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీస్ మాదిగ, ఎంఎసపీ ములుగు జిలాల నాయకులు మడిపెల్లి శ్యాంబాబు మాదిగ, ఎమ్మెస్పి నెమలి నర్సయ్య, వావిలాల సామ్మఇ, జన్ను రవి, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ముఖేష్, ఎంఎస్ఎఫ్ ములుగు జిల్లా కన్వీనర్ వాసంపెల్లి చైతన్య, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు వావిలాల సాంబశివరావు, పారునందుల శ్రీను, మునిగాల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.




## కలెక్టర్ కృష్ణ ఆదిత్యకు శ్రీ నాగులమ్మ మహా జాతర ఆహ్వాన పత్రిక అందించిన ట్రస్ట్ చైర్మన్



మంగపేట రూరల్ ప్రభాతవార్త: ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్యని బుధవారం శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్, ట్రస్ట్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలసి పూల బొకే అందజేశారు. అనంతరం మంగపేట మండలం రాజుపేట(లక్ష్మి నర్సాపురం)లో మార్చి 7 నుంచి 11 వరకు అంగరంగ వైభవంగా జరిగే శ్రీ నాగులమమ మహా జాతరకు రాగలరని ఆహ్వానించి ఆహ్వానించి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాడిశ నవీన్, ఆదినారాయణ, ఇందారపు రమేష్, జానపట్ల జయరాజు, మునిగేల మహేష్, కనుకుంట్ల నాగరాజు, బోడ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10 నుండి మే 10 వరకు జాగృతి కళాయాత్ర

**జాగృతి జిల్లా అధ్యక్షులు పోరిక రవీందర్**



ములుగు, మార్చి 1, ప్రభాతవార్త : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క ఆదేశాలతో ప్రజలతో ఈ నెల 10 నుండి మే 10 వరకు తెలంగాణ జాగృతి కళా యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలంగాణ జాగృతి ములుగు జిల్లా అధ్యక్షులు డా. పోరిక రవీందర్ తెలిపారు. ఓటు చైతన్యం, ప్లాస్టిక్ నిషేధం, అసంక్రమిత వ్యాధులపై అవగాహన, గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు, జరగకుండా వాటికి బానిస అవుతున్న యువకులకు వాటి వలన జరిగే అనర్థాలను వివరించుట, బాల్య వివాహాల వలన జరిగే నష్టాలను వివరించుటకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కళాయాత్ర చేపట్టుటకు గాను ఆయన బుధవారం ములుగు ఎస్పీ గౌస్ ఆలంను కలిసి పర్మిషన్ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సన్మానించారు.

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635,
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**E-TENDER NOTICE**

E-Tender are invited for "PIECE RATE WORKS OF DIFFERENT OPERATION OF PROCESSING AND PACKING OF SEEDS AT AREA OFFICES UNDER REGIONAL OFFICE, SECUNDERABAD". The Bid may be Seen & downloaded from NSC portal / website https://indiaseeds.enivida.com and www.indiaseeds.com. The last date for submission of Bids is **23.03.2023 at 02.00 P.M. and will be opened on same day at 02.30 P.M.** The detailed terms and conditions can be seen from tender schedule / website. Any changes will be placed only on NSC web-site.

F. No. Eng 11(01)/Rate Contract
NSC-HYD/2023-24
DATED: 01.03.2023

(A BRITTO)
REGIONAL MANAGER

# పరకాల వార్త

## బీఆర్ఎస్ నేతలు రేవంత్‌రెడ్డిని విమర్శించడం సిగ్గుచేటు

పరకాల, మార్చి 1, ప్రభాతవార్త



బీఆర్ఎస్ నేతలు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని విమర్శించడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి సౌజన్యలు అన్నారు. బుదవారం పట్టణంలోని స్వర్ణ గార్డెన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టీపీసీసీ అధ్యఓఉలు రేవంత్‌రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో పాదయాత్ర సోమవారం పరకాల పట్టణంలో సభ సక్సెస్‌ని చూపి ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఎమెల్యే చల్లా ధర్మారెడ్డి 2018 ఎన్నికల హామీలు ఏమయ్యాయని అడిగితే తప్పా అని ప్రశ్నించారు. నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీతోనే సాధ్యం అని చెప్పింది నిజం కాదా అని పేర్కొన్నారు. మీ ఎమ్మెల్యే నిజంగా ప్రజల శ్రేయస్సు కోసం పని చేసేవారు మీ ఎమ్మెల్యే నిజంగా ప్రజల శ్రేయసు కోసం పని చేసేవారు ఐతే ఎందుకు ఇచ్చిన మాటలకు కట్టుబడి లేరన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి మీది కాదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఇనగాల వెంకట్రామిరెడ్డి ఎంతో మంది నిరుపేదలకు వైద్య విద్యకు సహాయం అందించారన్నారు. 20 కోట్ల నుండి 1000 కోట్లకు ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఎలా ఎదిగారు చెప్పాలని ప్రశ్నించారు. పరకాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆయన అనుచరులు అనేక గ్రంధాలు విచ్చలవిడిగా చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యఓఉడు కొయ్యాల శ్రీనివాస్, మాజీ ఎంపిపి ఒంటేరు రామ్మూరి, దూపాక సంతోష్, రంజాన్‌అలీ, బుర్ర దేవేందర్, ప్రకాష్‌రెడ్డి, ప్రవీణ్, అలీ, క్రాంతి, మైపాల్‌రెడ్డి, బిక్షపతి, శ్రీను, పరమేశ్వర్, సుమన్, శ్రావణ్, రాకేష్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదు చేయాలి

పరకాల, మార్చి 1, ప్రభాతవార్త

భూపాలపల్లిలో టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్రపై దాడి చేసిన బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద దాడికి నిరసన రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి రాజకీయ బిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ అనే విషయాన్ని మరిచిపోవద్దని గతంలో కాంగ్రెస్ పార్టీలో జిల్లా అధ్యక్షునిగా ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, విప్ పదవులు అనుభవించి నేడు ఉన్న ఎమ్మెల్యే పదవి కాంగ్రెస్ భీఫామ్ మీదనే గెలిచారని గుర్తు చేశారు. వ్యక్తిగత స్వార్థ్యం కోసం కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక సభపై దాడి చేసి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ నేతలు ఇలాంటి రాజకీయాలు చేయదవ్వని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొయ్యల శ్రీనివాస్, మాజీ ఎంపిపి ఒంటేరు రామ్మూర్తి, దూపాక సంతోష్, రంజాన్ అలీ, బుర్ర దేవేందర్, ప్రకాష్‌రెడ్డి, ప్రవీణ్‌అలీ, క్రాంతి, మైపాల్‌రెడ్డి, బిక్షపతి, శ్రీను, పరమేశ్వర్, సుమన్, శ్రావణ్, రాకేష్ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల కోసం అత్యధిక సంక్షేమ పథకాలు

### తెలంగాణ రాష్ట్రంలోనే అమలు
### అంగన్వాడీ కార్యకర్తలకు అత్యధిక వేతనాలు
### మహిళల ఆరోగ్యం కోసం న్యూట్రీషియన్ కిట్స్
### బాలికల కోసం హెల్త్ అండ్ హైజెనిక్ కిట్స్ ఇవ్వడం చారిత్రాత్మకం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల, మార్చి 1, ప్రభాతవార్త

దేశంలో మహిళల కోసం అత్యధికంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో దేశంలో అత్యధిక వేతనాలు అంగన్వాడీలకు అందుతున్నాయని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని ఎం.ఎన్.రావు గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమెమ్లప్యే చల్లా ధర్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసిఆర్ నాయకత్వంలో మహిళా శిశు సంక్షేమ శాఖలో అద్భుతమైన పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు. గర్భం దాల్చిన ప్రతి మహిళ పోషకాహారం తినాలని దేశంలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్యలక్ష్మి పథకం తీసుకొచ్చి వారికి మంచి ఆహారం ఇస్తున్నామని, ఇందుకు కృషి చేస్తున్న అంగన్వాడీలను అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. అంగన్వాడీల కష్టం గుర్తించి, సీఎం కేసిఆర్ మూడు సార్లు వేతనాలు పెంచి, పిఆర్‌సి కూడా ఇచ్చారని, నేడు దేశంలో అధికంగా వేతనాలు తీసుకుంటున్నది మన రాష్ట్రంలోనేనని తెలిపారు. మహిళల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు ఏమి చెయ్యాలో సూచించాలంటూ, 9 మంది ఐఏఎస్ అధికారులతో కమిటీ వేసి, ఇతర రాష్ట్రాలకు పంపించి అధ్యాయనం చేయించారన్నారు. గర్భిణీ స్త్రీలు బాలింతలకు భోజనం, పాలు, గుడ్డుతో పాటు కేసీఆర్ కిట్ కింద నెలకు రెండు వేల రూపాయల చొప్పున 12వేల రూపాయలు, ఆడపిల్ల పుడితే అదనంగా మరో వెయ్యి రూపాయలు కలిపి, 13వేల రూపాయలు ఇచ్చి, కిట్‌లో బ్రాండెడ్ వస్తువులు, అందిస్తున్నారన్నారు. ఈ పథకానికి 1700 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని, గిరిజన కుటుంబంలో జరిగిన సంఘటన చూసి చలించిన సీఎం కేసిఆర్ కళ్యాణలక్ష్మీ, పథకం తెచ్చారని పేర్కొన్నారు. పథకం కింద కొన్ని లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతాయని చెప్పారు. పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు కేసిఆర్ న్యూట్రీషియన్ కిట్ అందిస్తున్నారని, 7వ తరగతి నుంచి 12వ తరగతి వరకు బాలికలకు హెల్త్ అండ్ హైజినిక్ కిట్స్ ఇవ్వాలని నిర్ణయించడం చారిత్రాత్మకమన్నారు. మహిళలకు రక్షణ కవచంగా ఉండేందుకు సఖి కేంద్రాలు, భరోసా కేంద్రాలు మహిళల భద్రత కోసం అమలు చేస్తున్నారని, ఇవి దేశానికి ఇది రోల్ మోడల్. భగీరథుని రూపంలో సీఎం కేసిఆర్ ఇంటింటికి నల్లా నీరు అందస్తున్నారని తెలిపారు. ఆసరా పెన్షన్ ద్వారా కుటుంబంలో వృద్దులకు కూడా సీఎం కేసిఆర్ గౌరవం కల్పించి, ఇలా అనేక విషయాల్లో చాలా మార్పు తెచ్చి పేద వాడికి అండగా మహిళలకు కవచంగా పని చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మహిళల కోసం అమలు చేస్తున్న ఇలాంటి ప్రతి పథకం గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు కూడా తెలియాలని, మనమంతా కలిసి ప్రచారం చేయాలన్నారు. సుస్థిరమైన రేపటి కోసం లింగ సమానత్వం రావాలి అంటే మొదట మనలో మార్పు రావాలని, తద్వారా సమాజంలో మార్పు రావాలని పేర్కొన్నారు. నేడు మహిళలో దేనిలో తీసిపోని విధంగా రాణిస్తున్నారని ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం, ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులు ఖాళీ బిందెలతో నీళ్లకు వెళ్లకుండా... ఇంటింటికీ నల్లా నీళ్లు ఇస్తున్న అపర భగీరథుడు సీఎం కేసిఆర్ అని అన్నారు. మహిళలు నేడు ఆకాశానికి నిచ్చెన వేస్తూ అన్ని రంగాల్లో దూసుకెళ్తున్న మహిళలకు సీఎం కేసిఆర్ పూర్తి స్థాయిలో ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. మహిళ నేడు పురుషులతో సమానంగా పని చేస్తూ ప్రతి మగవాడి విజయం వెనుక మహిళ ఉంటుందన్నారు. రిజర్వేషన్ల వల్ల నేడు చాలా మంది మహిళలు రాజకీయాల్లోకి వస్తున్నారని, రాష్ట్రంలోని మహిళల్లో దాగి ఉన్న శక్తిని సమాజానికి ఉపయోగపడటానికి రాష్ట్ర ప్రభుత్వం పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాలలో మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసి మహిళలను పొదుపు వైపు మళ్లించడం ద్వారా ఆ కుటుంబాన్ని ఆర్థికంగా భలోపేతం చేయడం, అదే సమయంలో ఆర్థిక క్రమశిక్షణ వైపు మళ్లించడం కోసం సంఘాలు ఏరనఆపటు చేసిందన్నారు. గ్రామాలలో మహిళా సంఘాల ద్వారా తీసుకున్న రుణాల వల్ల అనేక మంది మహిళల స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్‌జోన్ డీసీపీ కర్ణాకర్, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి పల్లెపాడు దామోదర్, నేషనల్ కంస్యూమర్స్ ఫోరం మెంబర్ ప్రీతి పాండే, రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, మున్సిపల్ మార్కెట్ సొసైటి చైర్మన్లు ఏసీపీ, ఎంపిపిలు, జడ్పిటిసిలు, కౌన్సిలర్లు, వైద్య, శిశు సంక్షేమ శాఖ అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలలో సామాన్యునిపై మోయలేని భారం

### - ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి


పరకాల, మార్చి 1, ప్రభాతవార్త



మరోసారి గ్యాస్ ధరలు పెంచి కేంద్ర ప్రభుత్వం సామాన్యులపై మోయలేని భారం వేసిందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గ్యాస్ ధర 340 రూపాయలు ఉండేదని, నేడు కేంద్ర ప్రభుత్వం పెంచడంతో 1125 రూపాయలు చేరిందని, రూ.1200 చెల్లించే స్థితికి రావడం కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోడి పనితీరుకు నిదర్శనం అన్నారు. నిత్యవసర ధరలు నియంత్రించడంలో విఫలమైన బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఏమి మేలు చేస్తుందని ప్రశ్నించారు. నిత్యావసర వస్తువుల ధరలు అందుబాటులోకి తీసుకువస్తామని పలు బహిరంగ సభల్లో తెలపడంతో ప్రజలు సంతోషపడ్డారని, కానీ క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతున్నా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు నిరంతరం పెంచుతూ ప్రజల సంక్షేమం మరిచి కార్పొరేటు శక్తులకు ఆర్థిక విధానాలను అనుకూలంగా మలిచి ఈ దేశ సంపదను దోచిపెడుతున్నారని అన్నారు. సామాన్య ప్రజలు ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు అవకాశాన్ని అంటే విధంగా ఉండడంతో రెండు పూటలా భోజనం చేయలేని స్థితి నెలకొందని, కొట్లాది మంది దారిద్రంతో జీవనం కొనసాగిస్తున్నా బిజెపి ప్రభుత్వం ధరలను తగ్గించక నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని లేని పక్షంలో బీఆర్ఎస్ తరుపున పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం

కొడకండ్ల, మార్చి1 ప్రభాతవార్త :



అలాగే మండలకేంద్రంలో సర్పంచ్ పి.మధుసూదన్, ఎంపీపీ జ్యోతి రవీంద్రనాయక్‌లు కలిసి నూతన అంగన్‌వాడీ సెంటర్1 భవనాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి సహాయ సహకారాలతో పూర్తిస్థాయిలో అంగన్‌వాడీ భవనాలు, వసతులు కల్పిస్తామని తెలిపారు. అందె యాకన్న, పేరం రాము, ఎంపీటీసీ కె.విజయలక్ష్మి అమరేందర్‌రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన జడ్పీచైర్మన్

చిల్పూర్, మార్చి1 ప్రభాతవార్త :



చిల్పూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మామిడాల లింగారెడ్డి కుమార్తెలు శ్రావ్య-వినయ్‌రెడ్డి, కావ్య-సద్విక్‌రెడ్డిల వివాహానికి కుటుంబ సమేతంగా జనగామ జిల్లాపరిషత్ చైర్మన్, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాలసంపత్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సరిత బాలరాజు, ఎంపీటీసీలు ఉమా సమ్మయ్య, సాదం నరసింహులు, పార్టీ నాయకులు వెంకటస్వామి, జగన్నాథం, ఇతర నాయకులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# గ్యాస్ దరలు పెంపుతో సామాన్యునిపై మోయలేని భారం

## సీపీఐ జిల్లా కార్యదర్శి బిక్షపతి, ర్రాష కార్యవర్గ సభ్యురాలు జ్యోతి

## కాళోజి సెంటర్‌లో సీపీఐ రాస్తారోకో



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
గ్యాస్ ధరలు పెంచి సామాన్యులపై మోయలేని భారం మోపుతున్నారని సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి అన్నారు. పెంచిన గ్యాస్ దరలు వెంటనే తగ్గించాలని బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో కాళోజి సెంటర్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్యోతి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గ్యాస్ ధర 340 రూపాయలు ఉన్న ధర నేడు కేంద్ర ప్రభుత్వం పెంచడంతో 1125 రూపాయలు చేరిందని, రూ. 1200 చెల్లించే స్థితికి రావడం కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోడి పనితీరుకు నిదర్శనం అన్నారు. తాము అధికారంలోకి వస్తే 100 రోజులలో నిత్యవసర ధరలు నియంత్రించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పలు బహిరంగ సభల్లో తెలపడంతో ప్రజలు సంతోషపడ్డారని, కానీ క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతున్నా పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలు నిరంతరం పెంచుతూ ప్రజల సంక్షేమం మరిచి కార్పొరేటు శక్తులకు ఆర్థిక విధానాలకు అనుకూలంగా మలిచి ఈ దేశ సంపదను దోచిపెడుతున్నారని అన్నారు. సామాన్య ప్రజలు ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటేవిధంగా ఉండడంతో రెండు పూటలా భోజనం చేయలేని స్థితి నెలకొందని, కోట్లాది మంది దారిద్రంతో జీవనం కొనసాగిస్తున్నా, బిజెపి ప్రభుత్వం ధరలను తగ్గించక నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని, లేని పక్షంలో గత పాలకులకు పట్టిన గతి బిజెపికి పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా సమితి సభ్యులు జక్కు రాజు, గౌడ్,కొట్టెపాక రవి, మాలోతు శంకర్, రాసమల్ల దీనా, కండే నర్సయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.సంతోష్, రవితేజ, యువజన జిల్లా కన్వీనర్ ప్రశాంత్‌యాదవ్, కుమార్ పాల్గొన్నారు.

# అసైన్డ్ భూమిని కబ్జా చేస్తున్న భూ భకాసురులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

## - ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, చందు రాజేందర్



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
అసైన్డ్ భూమిని కబ్జా చేస్తున్న భూభకసూరులపై క్రిమినెల్ కేసులు నమోదు చేయాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, చందు రాజేందర్ అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి మా భూములను కాపాడాలని, ఆర్డీవో, జిల్లా కలెక్టర్‌కు బాధితులకు వినతిపత్రం అందించారు. హసన్‌పర్తి మండలం దేవన్నపేట గ్రామంలో సర్వే నెంబర్ 190లో గత కాంగ్రెస్ ప్రభుత్వం దళిత నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ భూమిని అసైన్డ్ చేసింది. అమాయక దళిత కుటుంబాలను మాయమాటలు చెప్పి అట్టి భూమిని కాజేయాలని, ఆ భూమిపై కన్నేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు దళితుల ప్రమేయం లేకుండా ఫోర్జరీ సంతకాలతో భూములను అమ్మినట్టు నకిలీ పత్రాలను సృష్టించుకొని, వ్యవసాయ సాగుభూమిని ప్లాట్లుగా మార్చి కొట్ల రూపాయలను గడిస్తున్న రియల్ మాఫియాపై తక్షణమే చర్యలు తీసుకొని, అసైన్డ్ దారుల భూములను కాపాడాలని, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు పుట్ట రవి, చుంచు రాజేందర్‌లు ఆర్డీవో జిల్లా కలెక్టర్‌కు భూ బాధితులతో కలిసి వినతిపత్రం అందజేశారు.

# ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందిన డాక్టర్ పి.శ్రీనివాసరావు



ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 1 ప్రభాతవార్త :
కాకతీయ విశ్వవిద్యాలయ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ సహా ఆచార్యులు డాక్టర్ పి.శ్రీనివాసరావుకు ఆచార్యులుగా పధోన్నతి ఉత్తర్వులను వైస్‌చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అందచేశారు. 2008 సంవత్సరంలో సహాయ ఆచార్యులుగా ప్రవేశం అనంతరం 2020వ సంవత్సరంలో సహా ఆచార్యులుగా పధోన్నతి , విశ్వవిద్యాలయంలో డిఫ్ఫరెంట్లీ ఎబ్లేడ్ సెల్‌సంచాలకులుగా, అడ్మిషన్‌ల డైరెక్టరేట్ సంయుక్త సంచాలకులుగా, క్యాంపస్ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్‌గా, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ విభాగాధిపతిగా పనిచేశారు. ఆచార్య పి.శ్రీనివాసరావు ప్రస్తుతం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ విభాగ పాఠ్యప్రణాళిక అధ్యక్షులుగా ఉన్నారు. పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య పి.శ్రీనివాసరావు ను అభినందించారు.

# చికిత్స పొందుతున్న బాదితుడిని పరామర్శించిన నాయిని



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
రోడ్డు ప్రమాధంలో గాయపడి ఎంజీఎం హాస్పిటల్ చికిత్స పొందుతూ మరణించిన బాదావత్ చందు, మరియు తీవ్ర గాయాలతో చికిత్స పొందు తున్న ఇస్లావత్ శ్రీనివాస్ కుటుంబాలను హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, భూపాలపల్లి నియోజకవర్గ బాధ్యులు గండ్ర సత్యనారాయణ ఎంజీఎం హాస్పిటల్‌కు వెళ్లి సందర్శి ంచారు. బాధవత్ చందు మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. చందుకు ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అంకూష్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రహమతుల్లా, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ జమీరుద్దిన్, పాల్గొన్నారు.

# కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగంలో జాతీయ సెమినార్



ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 1 ప్రభాతవార్త :
ఈనెల 17,18వ తేదీల్లో రెండురోజుల జాతీయ సదస్సు “ఇమ్మకేషన్స్ ఎన్.ఈ.పీ 2020 ఆన్ మేనేజ్మెంట్ ఎడ్యుకేషన్” పై నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.వరలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించిన గోడపత్రికను తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య ఆర్.లింబాద్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ టి.శ్రీనివాసరావు, ఆచార్య వరలక్ష్మి, ఆచార్య ఎస్.నరసింహాచారి, డాక్టర్ కటకం పనీంద్ర, డాక్టర్ ప్రగతి ఉన్నారు.




# యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న మంత్రి ఎర్రబెల్లి



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామిని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బుదవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి పూజలు నిర్వహించి యాదాద్రి ఆలయాన్ని ప్రపంచ ప్రఖ్యాత ఆలయంగా ముఖ్యమంత్రి కేసిఆర్ తీర్చిదిద్దారన్నారు. గతంలో యాదాద్రికి వచ్చిన వారు ఇప్పుడు వచ్చి చూస్తే యాదాద్రి కేనా వచ్చింది అన్నంత అభివృద్ధి జరిగిందన్నారు. మహిమాన్వితమైన ఈ దేవాలయాన్ని సందర్శించే భక్తులకు ఈ ఆలయ ప్రాంగణంలోనే సకల సదుపాయాలు కల్పించారన్నారు. సీఎం కేసిఆర్ సూర్తితో తాను తన పాలకుర్తి నియోజకవర్గంలోని పలు దేవాలయాలను అభివృద్ధి పరుస్తున్నట్లు తెలిపారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఓ వరం

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



నిరుపేదల ఆరోగ్యానికి గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని పలువురు అనారోగ్యంతో బాదపడుతూ ఆర్థికంగా చితికలబడిన విషయం తెలుసుకొని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించి నేడు లబ్ధిదారులకు సర్క్యూట్ గెస్ట్ హౌస్‌లో చెక్కులను అందజేశారు. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చెక్కుల పంపిణి అనంతరం చీఫ్ విప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు. అనారోగ్యంతో బాదపడుతున్న అనేక మందికి ఇప్పటికే ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సహాయాన్ని అందించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే కోట్లాది రూపాయలను సీఎం సహాయనిధి నుండి అందివ్వడం జరిగింది. ఇకపై కూడా ఇంకా ఎక్కువ మొత్తంలో అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి యాత్రతో ఉలిక్కిపడుతున్న కేసీఆర్



**నర్సంపేట, మార్చి 01, ప్రభాతవార్త**

రేవంత్ రెడ్డి యాత్రతో ఉలిక్కిపడుతున్న కేసీఆర్ అని కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా పిసిసి చీఫ్ ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో చేస్తున్న యాత్రతో అవినీతి కుబేరుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ఉలిక్కిపడుతు అయోమయంలో ఎమ్మె ల్యేలను పిరికిపంద చర్యలకు ఉసిగొల్పుతు న్నాడని నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ పేర్కొన్నారు. భూపాలపల్లి లో రేవంత్ రెడ్డి పై బిఆర్ఎస్ చిల్లర మూకలు చేసిన దాడిపై కండన విడుదల చేశారు. ఈ సందర్భంగా సాంబయ్య గౌడ్ మాటాడుతూ తెలంగాణ పిసిసి అధ్యక్షుడు ఏనుముల రేవంత్ రెడ్డి చేస్తున్న హాథ్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా భూపాలపల్లిలో బహిరంగ సభను ఉద్దేశించి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న క్రమంలో కాంగ్రెస్‌లో గెలిచి స్వార్థ ప్రయోజనాల కోసం, జోడు పదవుల కోసం అక్రమ దందాల కోసం బీఆర్ఎస్‌లో చేరిన భూపాలపల్లి శాసనసభ్యుడు గండ్ర వెంకట రమణారెడ్డి తన అనుచరులతో కోడిగుడ్లు, టమా టలతో దాడి చేయించడం పిరికిపంద చర్యని, ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి కనుసన్నల్లో ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డి యాత్రలను అడ్డుకునే ప్రయత్నంలో పోకిరిలతో తన అనుచర గుండాలతో దాడులు చేయిస్తున్నారని అన్నారు. నిజాయితీ ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి భూపాలపల్లిలో గెలిచేవారని, కాంగ్రెస్ జెండాతో గెలిచి కోట్లకు పడగలెత్తిన ఎమ్మెల్యే ఇలాంటి చర్యలకు పాల్పడడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ జోడో యాత్రపై జరుగుతున్న దాడులను ప్రజాస్వామికవాదులు, మేధావులు, విద్యార్థులు రాజకీయాలకు అతీతంగా ఖండించాలని కోరారు.

# మిలియన్ మార్చ్ స్ఫూర్తితో తెలంగాణను కాపాడుకుందాం



**నర్సంపేట, మార్చి 01, ప్రభాతవార్త**

మిలియన్ మార్చ్ స్ఫూర్తితో తెలంగాణను కాపాడుకుందామని అంబటి శ్రీనివాస్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజల ఐక్యతకు మైలు రాయిగా నిలిచిన మిలియన్ మార్చ్ స్ఫూర్తితో కేసీఆర్ ద్రోహపూ రిత, అవినీతి నియంతృత్వ పాలనపై మరో పోరాటం చేసి తెలంగాణను కాపాడుందాం అని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి అంబటి శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. మార్చ్ 10న హైదరాబాద్ లో తెలంగాణ జనసమితి నిర్వహించే తెలంగాణ బచావో సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ స్థానిక జనసమితి కార్యాలయంలో వాల్ పోస్టర్ విడుదల చేసిన సందర్భంగా ఆయన మాటాడారు. జిల్లా అధ్యక్షుడు గుంటి రామచందర్, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ ప్రజలు వంచిస్తున్నాడని అమరుల త్యాగాలను ఉద్యమ ఆకాంక్షలను మరిచి అక్రమ సంపాదన, ఆధిపత్యం రాజకీయాల కొరకు తెలంగాణ ప్రాంత ప్రయోజనాలను తాకట్టు పెట్టారని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగ యువకుల ఆత్మహత్య లకు కారకుడయ్యాడని తన ఎన్నికల ప్రయో జనాల కొరకు తెలంగాణ ఆర్థిక వ్యవస్థను కుప్ప కూల్చి నాలుగున్నర లక్షల అప్పుచేసి రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని శ్రీనివాస్ విమర్శించారు. తెలంగాణను కాపాడుకొనుటకు తెలంగాణ ఉద్యమ శక్తులు ఐక్యమై మరో పోరాటానికి సిద్ధం కావాలని శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ జావిద్, బోనగాని రవీందర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గుంటి రామచందర్, కార్యదర్శి వెలిశాల రాజేష్, గుంటి సంజీవ, ఎండి. సంధాని, ఎండి. యాకుబ్‌ఖాన్, ఎండి నవీన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వాగ్ధానాలు నెరవేర్చడంలో పాలకులు విఫలం



**దుగ్గొండి, మార్చి 1, ప్రభాతవార్త**

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పాలకులు పూర్తిగా విఫలమయ్యారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ప్రజాగోస బిజెపి భరోస శక్తి కేంద్రాల కార్నర్ విజయోత్సవ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోడి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళి అవగాహన పరచాలన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తుందన్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టి ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. దళిత ముఖ్యమంత్రి చేస్తామని చెప్పినా పాలకులు మాటలకే పరిమితం అయ్యారన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని చెప్పిన పాలకులు నెరవేర్చలేదన్నారు. నిరుద్యోగ బృతి ఇస్తామని చెప్పి హామీలను తుంగలో తొక్కారన్నారు. రైతులకు రుణమాఫి చేస్తామని చెప్పి ఒక్కరికి కూడా ఇవ్వలేదన్నారు. రైతులకు ఉచితంగా ఎరువులు ఇస్తామని చెప్పినా పాలకులు మరిచిపోయారన్నారు. రాష్ట్రంలో విద్యుత్ సరఫరా ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నల్లబెల్లి సుదర్శన్, వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు రాష్ట్ర నాయకులు ఎడ్ల అశోక్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నర్సింహరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, జాటోతు సంతోష్, ముకిడె ప్రభాకర్, మాచర్ల దేవేందర్‌గౌడ్, పెంచాల సతీష్, రజిని భారతి, ఉమాదేవి, గొల్లపల్లి రాము, ఏరుకొండ కర్ణాకర్, దేవేందర్‌రెడ్డి, అజ్మీర రవీందర్, గడ్డమీది వెంకటయ్య, గొట్టెముక్కల సంజీవరెడ్డి, గోగుల ప్రకాష్‌రెడ్డి, రడం రమేష్, సొదారపు సారంగపాణి, అనగోని క్రాంతి, అన్నలింగన్న, కొలగాని రవి, బొటికె యుగేందర్, కొత్త శ్రీనివాస్, మద్దికాయల రాంబాబు, చిలువేరు రమేష్, శీలం సత్యనారాయణ పాల్గొన్నారు.

# అట్టహాసంగా కొనసాగుతున్న మహిళా క్రీడోత్సవాలు



**నల్లబెల్లి, మార్చి 1, ప్రభాతవార్త**

నల్లబెల్లి మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణంలో గత మూడు రోజులుగా మహిళా క్రీడోత్స వాలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా క్రీడల్లో ఆయా గ్రామాల మహిళా క్రీడాకారులు గెలుపొందగా మరికొన్ని క్రీడలు ఇంకా రెండు రోజులు కొనసాగుతున్నాయని స్థానిక జడ్పిటిసి జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. క్రీడోత్స వాల్లో భాగంగా బుధవారం క్రీడా ప్రాంగణానికి చేరుకున్న స్వప్న సుదర్శన్‌రెడ్డి మహిళా క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండల స్థాయి క్రీడలు పూర్తియిన అనంతరం నియోజకవర్గ స్థాయి క్రీడలు జరుగుతాయని ఆమె పేర్కొన్నారు. మహిళలకు క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు పడటంతో పాటు ఆహ్లాదకరమైన ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగించేందుకు ఉపయోగపడుతాయని ఆమె పేర్కొన్నారు. వీరి వెంట ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, మాజీ ఎంపిపిలు బానోతు సారంగపాణి, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, స్థానిక ఎస్ఐ సురేష్‌నాయక్, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు ఊట్కూరి భాగ్యలక్ష్మి, ఏపిఎం సునిత, పిఈటీలు, మహిళా క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట వార్త

## మహిళలు అన్నింటా రాణించాలి



**నల్లబెల్లి, మార్చి 1, ప్రభాతవార్త**

మహిళలు పురుషులతో సమానంగా అన్నింటా రానించాలని మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ పేర్కొన్నారు. మండలంలోని మేడపల్లి శివారు లక్ష్మీతండా అంగన్వాడీ కేంద్రంలో బుధవారం బాలలకు అక్షరాభ్యాస కార్యక్రమం సర్పంచ్ లావుడ్య తిరుపతి అధ్యక్షతన నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కూచన ప్రకాష్ బాలలకు అక్షరాభ్యాసం చేయించి అనంతరం బాలామృతం ప్యాకెట్ల పంపిణి చేపట్టారు. ఈ నేపథ్యంలో మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మహిళా ప్రతినిధులకు, మహిళా ఉద్యోగులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు సమాజంలోని పురుషులతో సమానంగా రాణించడంతో పాటు సాశించే విధంగా ఎదగాలని ఆయన కోరారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళల ప్రతిభ పురుషులను దాటి వేసిందని ఈ ప్రతిమ మునుముందు మరింత కొనసాగాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మాలోతు లక్ష్మిమోహన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్యామల దేవి, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, ఉపసర్పంచ్ పూజారి మమత, అంగన్వాడీ సిబ్బంది, ఏఎన్ఎంలు తదితర మహిళలు పాల్గొన్నారు.

## వెంకటాపురం సబ్ సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ



**దుగ్గొండి, మార్చి 1, ప్రభాతవార్త**

మండలంలోని వెంకటాపురం సబ్‌సెంటంను డిప్యూటి డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ ప్రకాష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వ్యాక్సిన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో సీజనల్ వ్యాదులపై అవగాహన పరచాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలకు తెలియపరచాలన్నారు. గ్రామంలో గర్భినీస్త్రీల నమోదు కార్యక్రమాన్ని చేయాలన్నారు. చిన్న పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు పడేవిధంగా చేయాలన్నారు. ఆశా కార్యకర్తలు గ్రామంలో సీజనల్ వ్యాదులపై అవగాహన పరిచే విధంగా చేయాలన్నారు. ఏఎన్ఎం రజిత ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుంది



**దుగ్గొండి, మార్చి 1, ప్రభాతవార్త**

క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుందని ఏపీఎం గుజ్జుల రాజ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్పోర్ట్స్ యూత్ ఆవరణంలో జరుగుతున్న ఆటల పోటీల్లో మందపల్లి కబడ్డీ టీమ్ మండల స్థాయిలో ద్వితీయ స్థానాన్ని గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలతో మానసిక ఉల్లాసం శారీరక దారుడ్యం పెంపొందిస్తుందన్నారు. గెలుపొందిన వారిలో మొగ్గం రజిత, గడ్డం కమల, రంగు అరుణ, బాగాయితి రాణి, లలిత, సిరిపల్లి సంధ్య, మాతంగి శైలజ, రాంపాక రజితలను స్థానిక సర్పంచ్ మొగ్గం మహేందర్, సీసీలు పద్మ, శ్రీలత అభినందనలు తెలిపారు.

## నెక్కొండలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**నెక్కొండ, మార్చి 1, ప్రభాతవార్త**

నెక్కొండ మండల కేంద్రంలో రెండు కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు మంజూరు చేయించగా అట్టి రోడ్లను బీసీ కాలనీ నుండీ ఎంఈవో ఆఫీసు వరకు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ సొసైటి చైర్మన్ మారం రాము, సీనియర్ నాయకులు చల్లా చెన్నకేశవరెడ్డి, సర్పంచ్ యమునారెడ్డి, ఎంపిటిసి కరీష్మ, మాజీ సొసైటి చైర్మన్ కొమ్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన ఎంపీపీ

**రూ. 2 కోట్లతో సిసి రోడ్డు పనులు**
**కేసిఆర్, కేటిఆర్, సత్యవతి రాథోడ్, దయాకర్ రావు, ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్‌కు కృతజ్ఞతలు**
**ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్**



**ములుగు, మార్చి 1, ప్రభాతవార్త :**
ములుగు పట్టణంలో సిసి రోడ్డు పనులకు గాను ప్రభుత్వం రూ. 2 కోట్లు మంజూరు చేసిందని, ఇందుకుగాను సిఎం కేసిఆర్‌కు, మంత్రులు కేటిఆర్, సత్యవతి రాథోడ్, దయాకర్ రావు, ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్‌లకు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ, బృందావన కాలనీలో బుధవారం ఆమె కొబ్బరి కాయలు కొట్టి సిసి రోడ్డు పనులను ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ములుగు పట్టణాభివృద్ధికి ఎన్ఆర్ఈజిఎస్ నిధులు 2 కోట్ల రూపా యలు ప్రభుత ్వం మంజూరు చేసిందని తెలి పారు. ములుగులోని అన్ని కాలనీల్లో సిసి రోడ్లు వేసి అభివృద్ధికి పాటుపడుతానని ఆమె పేర్కొ న్నారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతో పాటు గ్రామాలు, పట్టణాలలో సిసి రోడ్ల ఏర్పాటు కు కృషి చేస్తున్నారని తెలిపారు. ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సిఎం కేసిఆర్ బంగారు తెలంగాణగా మారుస్తున్నారని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల సమగ్రాభి వృద్ధికి ఎన్నో పథకాలు రూపొందిస్తున్నారని, అందులో భాగంగానే రైతు బంధు, రైతు భీమా, దళిత బంధు, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్‌లు, కేసిఆర్ కిట్, సాగునీటి కోసం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తున్నారని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యులు రియాజ్ మీర్జా, ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు యూనుస్, బిఆర్ఎస్ పార్టీ ములుగు పట్టణ మాజీ అధ్యక్షులు మేరుగు సంతోష్, వార్డు సభ్యులు అజయ్, సుభాష్, అక్రమ్, హరీష్, షకీల్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జైత్రయాత్రలో కుమార్ సేవలు మరువలేనివి

**-మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కొమరం ధనలక్ష్మి**



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ ములుగు నియోజకవర్గంలో నల్లెల్ల కుమారస్వామి సారధ్యంలో జైత్రయాత్ర కొనసాగించిందని పార్టీని బలంగా తయారు చేశారని, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కొమరం ధనలక్ష్మి అన్నారు. బుధవారం మండల కేంద్రంలని కాంగ్రెస పార్టీ ఎన్నికల కార్యాలయంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పడిగా పార్వతి అధ్యక్షతన కుమార్ స్వామి సంతాప సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ధనలక్ష్మి హాజరై మాట్లాడుతూ.. నల్లెల్ల కుమారస్వామి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో, ములుగు జిల్లా సాధనలో తన వంతు పాత్ర పోషించి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో కీలకంగా మాఇర, సీతక్క గెలుపులో ప్రధాన పాత్ర పోషించిన కుమారస్వామి మరణం చాలా బాధాకరం అని అన్నారు. గత రెండు సంవత్సరాల నుండి క్యాన్సర్ వ్యాధితో పోరాడుతూ ఈనెల 23న మరణిచడం చాలా దురదృష్ణకరమని అన్నారు. కుమారస్వామి ఆలోచనలు, ఆశయాలను కొనసాగిస్తామని తెలుపుతూ వారికవే మా ఘన నివాళులు అర్పిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాలడుగు వెంకటకృష్ణ, జెట్టి సోమయ్య, పెండెం శ్రీకాంత్, ఎంపీటీసీ గోపిదాసు ఏడుకొండలు, సర్పంచ్ లావుడియ లక్ష్మి, జోగ నాయక్, మిరియాల కృష్ణ, జంపాల చంద్రశేఖర్, కాటపూర్ సర్పంచ్ రేగ కళాయని, పోలేబొయిన సృజన, మద్దాలి నాగమణి, పులుసం లక్ష్మి, గోపిదాసు వజ్రమ్మ, కట్ల ప్రమీల,లక్ష్మి, రజిని, సూదిరెడ్డి జయమ్మ, దంతాల ఉపేంద్రనాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్లు, ఇంజనీర్లు కావాలనే లక్ష్యంతో చదవండి

**-భూక్యదేవ్‌సింగ్ సామాజికవేత్త**



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
డాక్టర్, ఇంజనీర్ జీవితంలో ఏదో ఒకటి సాధించాలని లక్ష్యంతో విద్యార్థులు చదవాలని సామాజికవేత్త విశ్రాంతి మున్సిపల్ కమిషనర్ భూక్య దేవ్ సింగ్ అన్నారు. బుధవారం మండలంఓలని చల్వాయి గ్రామంలో మోడల్ పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ఎంసెట, నీట్ స్లడీ మెటీరియల్ ఉచితంగా అందించారు. ఈ సందర్భందా పాఠ శాల ప్రధానోపాధ్యాయులు నిజాముద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా దేవ్ సింగ హాజరై మాట్లాడారు. ములుగు గడ్డ మీద పుట్టిన ప్రతి బిడ్డ తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని వారి జీవితాలలో వెలుగులు నింపాలని నేను అహర్నిశలు కృషి చేస్తూ విద్యార్థులు ఎంసెట్ ర్యాంక్ సాదించడం కోసం కావలసిన నాణ్యమైన స్టడీ మెటీరియల్స్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గల విద్యార్థులకు అందిస్తున్నానని అన్నారు. ప్రతి ఒక్కరూ లక్ష్మాన్ని పెట్టుకుని చదవాలని తప్పకుండా డాక్టర్లు, ఇంజనీర్లు కావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మీ జీవిత లక్ష్మాలను చేరుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మెటీరియల్స్ తీసుకున్న విద్యార్థులు దేవ్‌సింగ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి తప్పక మేము అనుకున్న లక్ష్యాలను సాధిస్తామని, మీరు మా కోసం చేసే కృషికి రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త దొంతి విజేంద్రరెడ్డి, కళాశాల అధ్యాపక బృందంతోపాటు విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వసతి గృహ సమస్యల పరిష్కారానికి కృషి



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
గోవిందరావుపేట మండల కేంద్రంలోని బాలికల వసతి గృహ సమస్యల పరిష్కారానికి వెంటనే కృషి చేస్తానని డిఆర్‌డిఓ ములుగు జిల్లా నాగ పద్మజ అన్నారు. పల్లె నిద్రలో భాగంగా మంగళవారం రాత్రి డిఆర్‌డిఓ నాగ పద్మజ వసతి గృహంలో విద్యార్థినిలతో గడిపారు. బుధవారం ఉదయం వార్డెన్ సరితతో కలిసి వసతి గృహ పరిసరాలను పరిశీలింఆచరు. వసతి గృహంలో నెలకొన్న సమస్యలను వార్డెన్ సరిత స్థానిక అధికారులను పిలిచి వసతి గృహ సమస్యల సదుపాయాల పరిష్కారానికి వెంటనే కృషి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి జాతీయగీతం ఆలపించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. విద్యార్థులు చక్కగా కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి వసతి గృహానికి అధికారులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు, ప్రతిష్టలు తెచ్చి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి శంకర్, సిబ్బంది పద్మజ తదితరులు పాల్గొన్నారు.




## కన్నాయిగూడెం మండలంలో కొమురం భీమ్ విగ్రహా ఏర్పాటు



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**
కన్నాయిగూడెం మండలంలోని కోమురం భీమ్ విగ్రహా ఆవిష్కరణ కార్యనిర్వహణ అధ్యక్షులు ఆలం రాంబాబు అధ్యక్షతన అత్యవసర సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ అత్యవసర సమావేశానికి తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడం బాబు, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొడం కృష్ణప్రసాద్ హాజరై కొమురం భీమ్ జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేఖంగా తన ప్రాణాలను లెక్క చేయకుండా వీరోచితంగా ఆదివాసీ హక్కులు, చట్టాలు అమలుకై పోరాడి అమరులైన కోమురం భీమ్ విగ్రహా ఆవిష్కరణకు కన్నాయిగూడెం మండలంలోని వివిధ ఆదివాసీ గూడెలను నుండి ఆదివాసీ ప్రజానీకం, యువతి యువకులు, కుల పెద్దలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, మేదావులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో పీరిల శ్రీనివాస్, ఆలం నాగేష్, ఆలం కుమార్, బొగ్గం బాబు, గుండ్ల పాపారావు, యాలం మురళి, ఆలం ప్రభాకర్, తూరం చొక్కరావు, కోరం సమ్మయ్య, పీరిల ప్రవీణ్, కొరగట్ల నాగేష్, వాసం మధుకర్ పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీలు చేసిన మండల ప్రత్యేక అధికారి



**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**
బ్రహ్మణపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బుధవారం ఎస్‌సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మంగపేట మండలం ప్రత్యేక అధికారి తుల రవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి విద్యార్థులను ప్రత్యేక మెను గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులందరూ విద్యార్థుల ప్రగతి కోసం పనిచేసి 100% మార్కులు సాధించేలా కృషి చేయాలని అన్నారు. వారి వెంట ఎంపీడీఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శ రాంజేందర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కత్తి శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఎం.రాజశేఖర, సంపత్, జవహర్‌లాల్, రంజీత్, వార్డన్ అశోక పాల్గొన్నారు.

## రాజుపేటలో కంటి వెలుగు కార్యక్రమం

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**
రాజుపేట పంచాయతీ నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం బుధవారం రోజు మండల ప్రత్యేక అధికారి తులా రవి, బ్రహ్మణపల్లి ప్రాథమిక ఆరోగయ కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కారం నిఖిల్, గ్రామపెద్దల సమక్షంలో ప్రారంభించారు. ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని రాజుపేట గ్రామ ప్రజల సద్వినియోగం చేసుకోవానలి పంచాయతీ కార్యదర్శి ఉపేంద్ర కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మండల అధికారులు, కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ నర్సింగ్‌రావు, హెల్త్ ఎడ్యుకేటర్ జైశ్రీ, ఏఎన్ఎం అరుణ, డాటా ఎంట్రీ ఆపరేటర్ హరీష్, ఆప్టిమెట్రీస్ సుప్రజా, ఆశ కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్ర, రాజుపేట పంచాయతీ ప్రత్యేక అధికారి ఇంచార్జ్ ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు బ్రోకర్‌గాళ్ల మాటలు నమ్మవద్దు..!

## తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలి

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**లింగాలఘణపురం, మార్చి1 ప్రభాతవార్త :** బ్రోకర్ గాళ్ల మాటలు ప్రజలు నమ్మవద్దని, వారి మాటలు వినడానికే బాగుంటాయి కానీ వాస్తవంలో వాళ్ల చేసేదేమీ లేదని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శించారు. లింగాలఘణపురం మండలం నేలపోగుల గ్రామంలో అంతర్గత సీసీరోడ్లకు, మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా గ్రామ పాఠశాలలో చేపట్టిన పనులకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బుధవారం ప్రారంభోత్సవాలు చేశారు. ఈసందర్భంగా మొత్తం 23.44లక్షలతో నేలపోగుల గ్రామ పాఠశాల ఆధునీకరణ, మౌళిక వసతులు, పెయింటింగ్, గ్రంథాలు వంటి అనేక సదుపాయాలను కల్పిస్తు ఈరోజు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో జరిగిన సభలో మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ తనకు ఈ గ్రామంపై ప్రత్యేక ప్రేమ ఉందని, తన శిష్యులు, తన దగ్గర పనిచేసేవారు ఈ గ్రామం వారే ఉన్నారన్నారు. అందుకే తాను ఈ గ్రామానికి కావాల్సినన్ని నిధులు ఇచ్చానని, ఇంకా అడుగుతున్నారు వాటిని కూడా పరిశీలిస్తానన్నారు. కొంతమంది పిచ్చిగా మాట్లాడుతున్నారని, తుపాకిరాముడు లాగా బండి సంజయ్, రేవంత్‌రెడ్డిలు మాట్లాడుతున్నారని, బ్రోకర్‌గాళ్ల మాటలు ప్రజలు నమ్మవద్దని, వారి మాటలు వినడానికే బాగుంటాయి కానీ వాస్తవంలో వారు చేసేదేమీ లేదని విమర్శించారు. ప్రజలకు అందుతున్న వివిధ పథకాలను మంత్రి ప్రజలకు వివరించారు. ఇక్కడ నేలపోగుల పాఠశాలకు నిధులు ఖర్చుపెడుతున్న కేసరి లక్ష్మీనారాయణ వారి కుటుంబాన్ని మంత్రి అభినందించారు. అలాగే ప్రభుత్వం ఏడువేల కోట్లతో ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరిస్తుందన్నారు. అనేక దుపాయాలు కల్పిస్తుందని, ఆయన శ్రమ, ఖర్చు ప్రభుత్వం చేస్తున్న నిధులన్నీ సత్ఫలితాలు ఇవ్వాలంటే తల్లిదండ్రులు వారి పిల్లలను తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలన్నారు. ఇక నేల పోగుల గ్రామానికి రెండుకోట్ల నిధులు ఇస్తానని, అవసరాన్నిబట్టి మరిన్ని నిధులు కూడా ఇస్తానన్నారు. నలభై ఏళ్ల తన రాజకీయ జీవితంలో తనకు ఇద్దరే ఇద్దరు సీఎంలు నచ్చుతారని ఒకరు ఎన్‌టీఆర్, మరొకరు కేసీఆర్ అన్నారు. కేసీఆర్ గొప్ప మనసున్న మహారాజు అని, ఆయనవల్ల రాష్ట్రం మొత్తం బాగుపడుతుందన్నారు. అనంతరంఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య మాట్లాడుతూ ఒక్కో విద్యార్థి మీద ప్రభుత్వం నెలకురూ.60వేలు ఖర్చుచేస్తున్నదని, అదీ ఆంగ్ల మీడియంలో చదువు చెబుతున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చదివించాలని, పెద్దపెద్ద చదువులు చదివిన వారు టీచర్లుగా ఇక్కడకు వస్తున్నారన్నారు. తల్లిదండ్రులు మాత్రం తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చదివిస్తున్నారని, ఇది మానుకోవాలని, పిల్లలను తప్పకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలన్నారు. కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యమాట్లాడుతూ మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా మొదటి విడత 176స్కూల్స్‌ను ఎంపికచేసి 80కోట్లరూపాయలను ఖర్చు చేస్తున్నామని, ఇందులో ఇప్పటికే 80స్కూల్స్‌లో అభివృద్ధి పనులుపూర్తయ్యాయని, నేలపోగుల గ్రామంలో పాఠశాలలో మంచి సదుపాయాల కల్పన జరుగుతున్నదన్నారు. మంచి సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని ఈ విద్యాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, నియోజకవర్గ వర్క్స్ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, దూసరి గణపతి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.





# మోసపూరిత ఆశలకు గురికావోద్దు

## జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్

**మహబూబాబాద్,మార్చి01,ప్రభాతవార్త:**



ప్రజలు సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురికావోద్దని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ సూచించారు. బుధవారం ఎస్పీ మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు ఇటీవల కాలంలో కొత్తకొత్త మార్గాల ద్వారా మోసాలకు పాల్పడు తున్నారన్నారు. దేశంలో సైబర్ నేరగాళ్లు మీకు క్రెడిట్‌కార్డులు ఇస్తామని, క్యాష్‌బ్యాక్ వచ్చిందనే నేపంతో వ్యక్తిగత డేటా, బ్యాంకు ఖాతాలో సోమ్ము కాజేస్తున్నారన్నారు. ఆన్‌లైన్ మోసాల ఉచ్చులో పడి చాలామంది అమాయకులు తాము కష్టపడి సంపాదించిన సొమ్మును పోగోట్టుకుంటున్నారన్నారు. ఫోన్‌కాల్స్ ద్వారా మిమ్మల్ని మాటల్లో పెట్టి క్యూఆర్‌కోడ్‌లను స్కాన్ చేయమన్నా, పిన్ ఎంటర్‌చేయమని చెప్పినా, ఓటిపిలు అడిగినా చెప్పకూడదన్నారు. అలా ఎప్పుడైనా జరిగిన వెంటనే హెల్ప్‌లైన్ 1930 నెంబర్‌కి కాల్‌చేసి పోలీస్ వారికి పిర్యాదు చేస్తే వారి ఖాతా లావాదేవీలను నిలిపివేసి మన సోమ్ము మనకు అందించే అవకాశం ఉంటుందని ఎస్పీ శరత్‌చంద్రపవార్ తెలిపారు.

# రాజకీయ పార్టీలు సమన్వయం పాటించాలి

## నేటి నుండి 144 సెక్షన్ అమలు

## జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి

**భూపాలపల్లి, మార్చి01, ప్రభాతవార్త**



జిల్లాలో రాజకీయ పార్టీలు సమన్వయం పాటించాలని, ప్రజలను ఇబ్బంది పెట్టే ఏ విధమైన బల ప్రదర్శనకు దిగితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి వెల్లడించారు. బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భూపాలపల్లి పట్టణంలో గురువారం నుండి 144 సెక్షన్ అమలు చేయటం జరుగుతుందని, ఇందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. వారం రోజుల పాటు 144 సెక్షన్ అమలు జరుగనుండగా గుంపులు, గుంపులుగా ఎవరూ ఉండరాదని, జన జీవనానికి ఇబ్బంది కలిగించవద్దని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా రాజకీయ పార్టీల నాయకుల సవాళ్లకు, బహిరంగ చర్చలకు పోలీసు శాఖ అనుమతి లేదని స్పష్టం చేశారు. మంగళవారం ఇరు పార్టీల మధ్య జరిగిన గొడవలు, దాడుల విషయంలో రెండు పార్టీల మీద కేసులు నమోదు చేశామని, ప్రజా శ్రేయస్సు దృష్ట్యా బహిరంగ ప్రదేశంలో చర్చలకు ఎవరికి అనుమతిలేదని అన్నారు. జిల్లా కేంద్రంకు ఇతర ప్రాంతాల నుండి పలు అవసరాల నిమిత్తం ప్రజలు వస్తారని వారికి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణ,ప్రజలశ్రేయస్సు పోలీసులుఅభిమతమని ఎస్పీ పేర్కోన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి పోలీస్‌శాఖ కృషి

## గంగారంలో మెగాహెల్త్ క్యాంపు నిర్వహణ

## ప్రారంభించిన ఎస్పీ శరత్‌చంద్రపవార్

**గంగారం, మార్చి 1, ప్రభాతవార్త**

ఏజెన్సీ షెడ్యూల్డు ప్రాంతాల్లోని మారుమూల గ్రామాల గిరిజనుల అభివృద్ధి కొరకు పోలీస్‌శాఖ కూడా కృషి చేస్తున్నదని, అయితే గిరిజనులను నిషేధిత సంఘ విద్రోహ శక్తులు కొన్ని పెడదోవ పట్టిస్తున్నాయని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ అన్నారు. ఏజెన్సీలోని గంగారం మండల కేంద్రంలో జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన మెగా హెల్త్‌క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎస్పీ మాట్లాడుతూ గిరిజనులకు మాయమాటలు చెప్పి పెడదారి పట్టించేందుకు, భయభ్రాంతులకు గురిచేసేందుకు ప్రయత్నించే వారి సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించాలన్నారు. మారుమూల గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం సామాన్య ప్రజానీకానికి పోలీసులు అండగా ఉంటారని తెలయజేయడంలో భాగమన్నారు. ఏజెనీ ్స గ్రామాల యువత ఉన్నతచదవులు చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించాలని, తద్వారా ఏజెన్సీ ప్రజల అభివృద్ధికి సహకరించాలని కోరారు. చెడు ఆలోచనలతో చెడు దారులు తొక్కవద్దన్నారు. గంగారం గ్రామంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నతపాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ మెగా హెల్త్ శిబిరంలో 1200 మందికి పైగా హాజరయ్యారని పోలీసులు తెలిపారు. ప్రత్యేక వైద్య నిపుణులతో కలిసి మొత్తం 29 మంది డాక్టర్లు ఈ శిబిరంలో తమ సేవలందించారని తెలిపారు. ఐఎంఎ మహబూబాబాద్ శాఖ, బ్లూ క్రాస్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో రూ.25 వేల విలువ గల మందులు, ఐఎంఎ నర్సంపేట శాఖ రూ.25 వేలు, రోటరీక్లబ్ నర్సంపేట శాఖ రూ.10 వేల విలువ గల మందులను శిబిరంలో రోగులకు ఉచితంగా పంపిణి చేసేందుకు అందజేసారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎఎస్‌పి జోగుల చెన్నయ్య, ఇంచార్జి డిఎస్‌పి రమణబాబు, డిఎంహెచ్‌ఓ హరీష్‌రాజ్, డిప్యూటి డిఎంహెచ్‌ఓ అంబరీష, ఎంపిపి సువర్ణపాక సరోజన, ఎంపిటిసి భద్రమ్మ, వైస్‌ఎంపిపి వీరభద్ర, సర్పంచ్‌లు చింత సారక్క, సూరయ్య, బాలకృష్ణ, సాంబయ్య, వెంకటలక్ష్మి, గూడూరు, బయ్యారం సిఐలు యాసిన్, బాలాజి, ఎస్‌ఐలు ఉపేందర్, దిలీప్, సతీష్,రమాదేవి, ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షుడు సైప సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# స్మార్ట్ సిటీ పనులలో వేగం పెంచండి

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

స్మార్ట్ సిటీ పనులలో వేగం పెంచాలని హన్మకొండ కలెక్టర్ సిక్తాపట్నాక్ అధికారులను ఆదేశించారు. బుధవారం కూడా కార్యాలయంలోని సమావేశ మందిరంలో కూడా స్మార్ట్ సిటీ, బల్దియా ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్ అధికారులు, కాంట్రాక్టర్లతో స్మార్ట్ సిటీ పనుల పురోగతిని కమీషనర్ ప్రావీణ్యతో కలిసి సమీక్షించి నిర్ధేశిత గడువులోగా పనులను పూర్తి చేయుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం బల్దియా పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న స్మార్ట్ రోడ్డు పనుల పురోగతి, నగరానికి నాలుగు వైపులలలో ఏర్పాటు చేస్తున్న గ్రాంట్ ఎంట్రెన్స్ (ముఖద్వారాలు) నిర్మాణ పనులతో పాటు కొనసాగుతున్న భద్రకాళి బండ్ పనులైన ఫుడ్ కోర్టు పనులు, మరుగుదొడ్ల ఏర్పాటు పనులు, గ్రీనరి పనుల పురోగతి పనులు, వడ్డెపల్లి బండ్‌పై కొనసాగుతున్న రిటైనింగ్ వాల్ పనులు సియాస్కొ పనులు సైయిర్ కేస్ పనుల పురోగతి ఉర్సు వద్ద కొనసాగుతున్న గణేష్ నిమజ్జన ట్యాంక్ పనులు, అజార హాస్పిటల్ వద్ద నిర్మిస్తున్న కల్వార్టు రిటైనింగ్ వాల్ పనులు ప్రెసిడెన్సీ స్కూల్ వద్ద కల్వార్టు నిర్మిత పనులు, బాల సముద్రం పోతన నగర్‌లో కొనసాగుతున్న ద్వితీయ చెత్త తరళింపు కేంద్ర నిర్మాణ పనులు, అమ్మవారిపేటలో 150 ఎంఎల్‌డి కెపాసిటితో ఏర్పాటు చేస్తున్న ఎఫ్‌ఎస్‌టిపి పనుల పురోగతి 5ఎంఎల్‌డి 15 ఎంఎల్‌డి సామార్థ్యంతో కొనసాగుతున్న ఎస్‌టిపి పనులు బయో మైనింగ్ పనుల పురోగతిపై సుధీర్ఘంగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ ప్రవీణ్‌చంద్ర, సిటీ ప్లానర్ వెంకన్న, కూడా పివో అజిత్‌రెడ్డి, సీఎంహెచ్ ఓడ రాజేష్, సిహెచ్ ఓ.శ్రీనివాసరావు, ఈఈలు రాజయ్య, బిఎల్ శ్రీనివాసరావు, డీసీసీ ప్రకాష్‌రెడ్డి, స్మార్ట్ సిటి ప్రతినిధి ఆనంద్, ఓలేటి ఇంజనీరింగ్ అధికారులు గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.



# సంస్థ మనుగడకు ప్రతి ఒక్కరు సహకరించాలి

## ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు

**భూపాలపల్లి, మార్చి01, ప్రభాతవార్త**

యాజమాన్యం నిర్ధేశించిన ఉత్పత్తి పెంపునకు ప్రతి ఉద్యోగి సహకరించాలని, సింగరేణి మనుగడకు కృషి చేయాలని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. భూపాలపల్లి ఏరియాలోని గనులలో ఓసీపీ 02లో 5 వేల టన్నుల ఉత్పత్తి జరుగుతుందని, కేటికే ఓసీపీ 03లో భూసేకరణ విషయంలో కొంత మేర ఉత ్పత్తి ఆశించిన మేరకు చేయలేక పోయామని అన్నారు. అంతే కాకుండా కార్మికులు తరచుగా గైర్హాజర్ అవుతున్నందున నిర్ధేశిత లక్ష్యంకు దూరంగా ఉన్నామన్నారు. గైర్హాజర్ విషయంలో కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించినప్పటికి వారి విధానంలో మార్పు రావటం లేదని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా రక్షణ పరంగా తగు చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి రోజు షిఫ్టు సమయంలో రక్షణ విషయంలో అవగాహన కల్పించటం జరుగుతుందని అన్నారు. వాస్తవానికి రక్షణ విషయంలో యాజమాన్యంతో పాటు కార్మికులు సైతం భాద్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఏరియాలో హెల్మెట్ ధరించిన వారిని మాత్రమే విధులకు అనుమతి ఇవ్వటం మూలంగా ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పట్టాయని అన్నారు. గత నెల జనవరి మాసంలో భూపాలపల్లి ఏరియాలో



ఫిబ్రవరి నెలలో 4.78 లక్షల టన్నులు ఉత్పత్తి చేయాలని లక్ష్యం కాగా 2.74 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 57 శాతం నమోదు చేయటం జరిగిందని అన్నారు.

# వీది కుక్కలు,కోతుల బెడదను నివారించాలి..



**నడికూడ,ప్రభాతవార్త:**
గ్రామాల్లో కోతులు,కుక్కల బెడదను నివారించాలని గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిదులను, సంబందిత అధికారులను వేడుకుంటున్నారు. గ్రామాల్లో కోతులు జనావాసాల మద్య తిరుగుతూ మనుషులను భయ భ్రాంతులకు గురిచేస్తున్నాయి. అలాగే వీది కుక్కలు గ్రామాల్లో వీదుల వెంబడి తిరుగుతూ దారిన వెళ్ళే వారిపై మొరుగుతూ, వాహనాలను వెంబడి స్తున్నాయి. వాహనాదారులు అదుపు తప్పి కింద పడుతూ గాయాలపాలవుతున్నారు.వీది కుక్కలు కనుక కరిచినట్లయితే రేబిస్ వ్యాది సోకే ప్రమాదం ఉంది.పలు చోట్ల వీది కుక్కలు,కోతుల దాదులు జరుగుతున్న సంఘటనలు పత్రికల్లో, టీవిల్లో వస్తున్న వార్తలు గ్రామాల్లో ఆందోళనకు గురి చేస్తున్నారు.వీది కుక్కలతో పిల్లల ప్రాణాలకు ముప్పు ఉందని పిల్లలను ఒంటరిగా బయటకు పంపాలంటే గ్రామాల్లో జంకుతున్న పరిస్తితి కనపడుతుంది. గ్రామాల ప్రజాప్రతినిదులు, సంబందిత అధికారులు పట్టించుకొని కుక్కలు, కోతుల ద్వారా మనుషులకు హాని జరగకుండా కాపాడాలని పలువురు కోరుతున్నారు.

### అధికారులు,పాలకులు పట్టించుకోవాలి
### లోకటి నగేష్,ఆరెకుల నడికూడ మండల అద్యక్షుడు

గ్రామాల్లో కోతులు,కుక్కల బెడద ఎక్కువవుతుందని ప్రజాప్రతినిదులు పట్టించుకోవాలని నడికూడ గ్రామానికి చెందిన ఆరె సంఘం నడికూడ మండల అద్యక్షుడు లోకటి నగేష్ అన్నారు.కోతులు మనుషుల మీదకు వస్తూ భయపెడుతున్నాయి.కుక్కలతో కూడా జనాలు ఇబ్బందులు పడుతున్నారు.వీటితో మనుషులకు ప్రమాదాలు జరగకుండా వెంటనే సంబందిత అధికారులు,గ్రామ పాలకులు స్పందించి వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలి.




## ఎమ్మెల్యేను కలిసిన ముధిరాజ్ సంఘ సభ్యులు



**హసన్‌పర్తి ప్రభాతవార్త మార్చి 01:**
హసన్ పర్తిమండలం ముధిరాజ్ సంఘం నూతనంగా ఎన్నికైన కమిటి సభ్యులు 66వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌ను కలిసి పుష్పం గుచ్ఛం అందజేశి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా ముధిరాజ్ సంఘం అధ్యక్షుడు శీలం ప్రుధ్వీరాజ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటి మొదటి సారిగా ఎమ్మెల్యేను కలవడం జరిగిందని అన్నారు. ముధిరాజ్ సంఘం అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి మరవ లేనిదని రాష్ట్ర ప్రభుత్వం ముధిరాజ్ కులం సంఘం పట్ల సానుకూలంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు పిట్టల కుమారస్వామి, పెద్దల నర్సింహులు. పిట్టల సదానందం, శీలం రమేశ్, పెద్దమ్మ సారంగపాణి, పిట్టల జితేందర్, పెద్దమ్మ శ్రీనివాస్, శీలం రాజేందర్, పెద్దమ్మ సుధాకర్, వెంగళ రాజ్, శీలం బిక్షపతి, గోనెల ఉపేందర్, సంగినేని వీరేశం, పెద్దమ్మ శ్రీనివాస్, పెద్దమ్మ రాజ్ కుమార్, పిట్టల చిరంజీవి, పిట్టల రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహానీయుల విగ్రహం గోరీల ప్రక్కన ఏర్పాటు చేయడం భాధాకరం

### కలెక్టర్‌కు పిర్యాదు చేసిన అంబేడ్కర్ సంఘం నాయకులు

**ఎల్కతుర్తి ప్రభాతవార్త మార్చి 01:**
మండల కేంద్రంలోని భావుపేట గ్రామంలో కొందరు గుత్తేధారులు భూర్జువ పార్టీకి చెందిన గ్రామ సర్పంచ్ ఎంపిటిసి ఉద్దేశపూర్వకంగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేడ్కర్ విగ్రాహ నిర్మాణం గోరీల ప్రక్కన ఏర్పాటు చేయాలని చూడడం అత్యంత భాధాకరం అని జిల్లా అధ్యక్షులు అంబాల ఆనంద్ అన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ లాంటి మహానీయుని విగ్రహం ఇళ్ల మధ్యన ఉన్న గోరీల నడుమ నిర్మించడం అత్యంత భాధాకరం అని అన్నారు. గ్రామ పంచాయితీ వద్ద లేదా ఇతర అనూకూలమైన స్థలంలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ షిక్త పట్నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అంబాల ఆర్యరాజ్, చందు, బాహుపేట గ్రామ యువత బత్తిని ప్రధీప్ గౌడ్, దాట్ల మణిచంద్, భదనాపురం సంపత్, ఏకలవ్యా, దాట్ల సంధీప్, ఎలభోయిన అరవింద్, గంగరభోయిన ప్రవీణ్, కీర్తి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## సిడిపివో కార్యాలయం ముందు అంగన్‌వాడి టీచర్స్ ధర్నా



**భీమదేవరపల్లి ప్రభాతవార్త మార్చి 01:**
మండల కేంద్రంలోని నాలుగు మండలాల అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియి ఆధ్వర్యంలో భుధవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీల కనీస వేతనాలు రిటైర్ బెన్ఫిట్స్ అందేల ప్రభుత్వ చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సమారు 70వేల మంది అంగన్వాడీ టీచర్స్ విధులు నిర్వహిస్తున్నారని వారికి కపీస గౌరవ వేతనం ఇవ్వకుండా నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తుందని అన్నారు. కనీస వేతనం 26వేలతో పాటు టిఏ డిఏల బకాయిలను చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ కె.జమున, రత్నగిరి, పి.శోభ రాణి, ముల్కనూర్ అరుణ, ముస్తాపూర్ జి.శోభ, ఎన్,శోభ, సులోచన, రాధిక, కీరీటి, మనోహర, సిఐటియు రాష్ట్ర నాయకులు పద్మ, పుల్ల అశోక్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## 43వ డివిజన్‌లో కంటి వెలుగు కార్యక్రమం



**మామునూర్ ప్రభారతవార్త మార్చి 01:**
గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ పరిధిలోని గణేశ్ నగర్‌లోఎమ్మెల్యే ఆధేశాల మేరకు పిహెచ్‌సి రంగసాయిపేట ఆద్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా స్థానిక కార్పోరేటర్ ఈధురు అరుణ విక్టర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ ప్రవేశ పెట్టిన కంటి వెలుగు కారక్రమానికి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పేదప్రజల జీవితాల్లో వెలుగు నింపడానికి కలంటి వెలుగు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అవసరమన ప్రతి ఒక్కరికీ అవసరం అయిన మందులు కళ్ల జోడ్లు శస్త్ర చికిత్స చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అక్కపల్లి స్పందన్ గౌడ్, ఎండి.యాకూబ్ ఖాన్, బొమ్మ సదానందం, కావటి సారయ్యా, ఈధ ప్రభాకర్, ఎర్ర సాంబయ్యా, కలకోట్ల క్రాంతి, ఉసిల్ల కుమార్, రాజశేఖర్, మైధం బాబు, ఎండి.సాధికారాణి, కంటివెలుగు కో ఆర్డినేటర్ సుజాత, డా.అనూష, డా.కల్పణ, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

### జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు



**ఐనవోలు,మార్చి01,ప్రభాతవార్త**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు కోరారు. బుధవారం మండలంలోని ఉడుతగూడెం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ బరిగెల ఆరోగ్యంతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యంపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెరుగు కిరణ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు వి.మల్లయ్య, వార్డు సభ్యులు తాటికాయల ఆనందం, మిద్దెపాక నాగమణి, చిదురాల మమత, బరిగెల కుమారస్వామి, ప్రజలు పాల్గొనా న్నరు.

## సాగు నీరు రాక... ఎండుతున్న పంటలు

### రైతు రాజ్యమంటే ఇదేనా...?
### ఎమ్మెల్యే 'అరూరి' చొరవ తీసుకోవాలని రైతుల విజ్ఞప్తి



**ఐనవోలు,ప్రభాతవార్త :**
ధర్మసాగర్ రిజర్వాయర్(దేవాదుల)నుండి రావలసిన సాగు నీరు రాక తమ పంటలు ఎండిపోతున్నాయని వనమాలకనపర్తి గ్రామ రైతులు రిపిక ఎల్లస్వామి, రిపిక చిన్న ఎల్లయ్య,సింగారపు కనకయ్య,రవి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం స్తానికంగా వారు మాట్లాడుతూ పెట్టుబడి పెట్టి ఆశతో వ్యవసాయం చేసుకుంటున్న వారికి కెనాల్ ద్వారా సాగు నీరు రాకపోవడంతో నష్టపోతున్నామని తమ గోడును వెలిబుచ్చారు.విద్యుత్ సరఫరాలో సైతం కోతలు విధించడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రభుత్వం సాగు నీరు,24 గంటల ఉచిత కరెంట్ ఇస్తుందని నేతలు చెప్పడం మాటలకే పరిమితమైందని రైతు రాజ్యమంటే ఇదేనా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా తమకు సాగు నీరు,కోతలు లేని కరెంట్ సరఫరా అందించేలా ఎమ్మెల్యే అరూరి రమేష్ చొరవ తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## బీరప్ప గుడి నిర్మాణానికి భూమి ఇచ్చిన మహానీయులు

**వేలేరు ప్రభారతవార్త మార్చి 01:**
గొల్ల కురుమల ఇలవేల్పు అయిన బీరప్ప దేవుడు ఊరు ప్రజలను సల్లంగా చూడాలని ఊరు ప్రజల కోరిక మేరకు రెండు గుంటల స్థలాన్ని ధానం ఇచ్చిన మహానీయునికి దేవుని ఆశిస్సులు ఉండాలని కులస సంఘం పెద్దలు కోరుచున్నారు, మండల కేద్రంలోని భీరప్ప గుడి నిర్మాణానికి గొల్ల కురుమ కులస్థుల సమక్షంలో ఆలయ నిర్మాణానికి దస్తరి రవిందర్ తండ్రి పెద్ద రాజయ్య భార్య ఉమా, కుమారులు వంశీ రెడు గుంటల స్థలాన్ని ధానం చేయడం కులస్తులు అబినంధించారు. అనంతరం కుల సంఘం పెద్దల సమక్షంలో అలయ నిర్మాణానికి ముగ్గు పోయడం జరిగిందని ధాతలు ఎవరైనా ఉంటే ముందుకు రావాలని కుల సంఘం పెద్దలు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కులస్తులు పాల్గొన్నారు.



# బడి పిల్లల భవితకు బంగారు బాట మన ఊరు మనబడి

**-ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి**

**బచ్చన్నపేట, మార్చి1 ప్రభాతవార్త :**
బడిపిల్లల భవితకు బంగారు బాట వేసేందుకు మన ఊరు మనబడి అని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. మండలంలోని కొడ్వటూరు గ్రామంలో సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మన ఊరు మనబడి కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలలో అదనపు హంగులతో రూపుదిద్దుకున్న గదులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలని, బడి పిల్లల భవితకు బంగారు బాటలు వేయాలనే లక్ష్యంతో సీఎం



కేసీఆర్ మన ఊరు మనబడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. కార్యక్రమంలో ప్రతీ గ్రామీణ స్థాయిలోని పాఠశాలల్లో ఆ పాఠశాలకు కావాల్సిన మౌళిక సదుపాయాలు అన్నింటిని ఏర్పాటుచేశారని, వీటిద్వారా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు కార్పోరేట్ తరహా పరిపాలన కూడా కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి, జడ్పీవైస్ చైర్మన్ భాగ్యలక్ష్మీ, అంజయ్య, వైస్ ఎంపీపీ అనిల్‌రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి రుద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ, జిల్లాపంచాయతీ రాజ్ డీఈ చంద్రశేఖర్, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, డీఈ లక్ష్మీనారాయణరెడ్డి, ఏడీ ఈ వేణుగోపాల్, ఏఈ రాజనకుమార్, నరసింహారెడ్డి, ఎంపీడీవో రఘురామకృష్ణ, ఎస్ఎంసీ చైర్మన్ పాకాల చిరంజీవి, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వికలాంగుల సమస్యలు పట్టవా..!

**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి1 ప్రభాతవార్త :**
పేదరికమే అంగవైకల్యం పెరగడానికి కారణమని, అలాంటి పేదరిక నిర్మూలనకు బడ్జెట్‌లో నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు కేటాయించలేదని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట సురేందర్‌ప్రశ్నించారు. బుధవారం ఎన్‌పీఆర్‌డి సంఘ కార్యాలయంలో గౌరవ అధ్యక్షుడు పిట్టల కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సురేందర్ పాల్గొని మాట్లాడారు. వికలాంగుల సంక్షేమంపట్ల పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని, ధరలుపెరుగుతున్నా వాటిని ఎందుకు అరికట్టడం లేదన్నారు. తమకు 4,628కనీస వేతనం ఇవ్వాలని నరేంద్రమోడీ జీవో ఇవ్వడం జరిగిందని, వీటితోఎలా బ్రతుకుతామని ఆవేదన వ్యక్తంచేశారు. 45లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్‌లో నూటికి 64రూపాయలు అట్టడుగు వర్గాల ప్రజలు పన్ను కడుతున్నారని కేవలం ఐదురూపాయలు మాత్రమే ధనవంతులు కడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమంకోసం నిధులు కేటాయింపులో నిర్లక్ష్యం చేసిందన్నారు. వికలాంగులు అంటే ఆసరా లబ్ధిదారులుగా రాష్ట్రప్రభుత్వం చూస్తుందన్నారు. పెన్షన్ పెంపుకోసం బడ్జెట్‌లో ఎందుకు ప్రస్తావించలేదని, తమకు స్వయం ఉపాధి రుణాలు, వివాహ ప్రోత్సాహకం పరికరాలు పంపిణీకోసం



ఎలాంటి నిధులు కేటాయించలేదన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ఎడ్ల రమాదేవి, ప్రధాన కార్యదర్శి ఆకారపు కుమార్, కోశాధికారి పిలిగిల రాజయ్య, సహాయ కార్యదర్శి రడపాక యాదగిరి, కామాల శ్రీనివాస్, వలబోజు వెంకటేశ్వర్లు, బడికె కుమారస్వామి, రజిత, విశ్వనాథం, పిట్టలకుమార్ పాల్గొన్నారు.

# సాగునీరు అందించాలని ఎమ్మెల్యేకు వినతి

**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి1 ప్రభాతవార్త :**
నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధర్మసాగర్ మండలం నర్సింగరావుపల్లి గ్రామానికిచెందిన పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు, నాయకులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్‌కు పోయే దేవాదుల పైపులైన్ ఫస్ట్‌ఫేస్ ఫస్ట్‌పాయింట్ ద్వారా నర్సింగరావుపల్లి గ్రామానికి సంబంధించిన పంట పొలాలకు



సాగునీరు అందించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందచేశారు. ఇందుకుసానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రాజయ్య దేవాదుల పైపులైన్ ఫస్ట్‌ఫేస్ ఫస్ట్‌పాయింట్ ద్వారా ధర్మసాగర్ మండలంలోని నరసింగారావుపల్లి, శాయిపేట, ఎలుకుర్తి, కేశవనగరం, పెద్దపెండ్యాల, రాంపూర్ మొదలగు గ్రామాలకు సంబంధించిన చెరువులను త్వరితగతిన సాగునీటితో నింపి ఎక్కడ కూడా పంటపొలాలు ఎండకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బండారు రవీందర్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ యాద కుమారస్వామి, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి గుంటవరం దేవేందరావు, గ్రామశాఖ అధ్యక్షులుకుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదరణ చూసి ఓర్వకనే రేవంత్‌రెడ్డిపై దాడి



**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి1 ప్రభాతవార్త :**
మంగళవారం భూపాలపల్లిలో జరిగిన తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి హాత్‌సే హాత్‌జోడో యాత్రలో భాగంగా బహిరంగ సభ జరుగుతుండగా రేవంత్‌రెడ్డిపై భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అతని అనుచరులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్‌పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్ అన్నారు. బుధవారం సతీష్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పాదయాత్ర వలన రోజురోజుకు కాంగ్రెస్‌పార్టీపై పెరుగుతున్న ఆదరణ చూసి భయభ్రాంతులకు గురైన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, నాయకులు దాడులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యేగండ్ర వెంకటరమణారెడ్డికి రాజకీయ భిక్షపెట్టింది కాంగ్రెస్‌పార్టీ అని మరిచిపోవడం విశ్వాసఘాతుకమన్నారు. గతంలో కాంగ్రెస్‌పార్టీలో రమణారెడ్డి జిల్లా అధ్యక్షులుగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, విప్ పదవులను అనుభవించి కాంగ్రెస్‌పార్టీ బిఫామ్‌తో గెలిచి బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకుని ఇలా దాడులు చేయడం హేయనీయమైన చర్యఅని ఖండించారు. నియోజకవర్గ కాంగ్రెస్ ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డిపై దాడిచేసిన ప్రతీ బీఆర్‌ఎస్ నాయకులను వెంటనే అరెస్టు చేసి వారిపై కేసునమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## డాక్టర్ ప్రీతి ఘటనపై సిట్టింగ్‌జడ్జితో విచారణ జరిపించాలి

**కొడకండ్ల, మార్చి1 ప్రభాతవార్త :**



వరంగల్ మెడికో విద్యార్థి ప్రీతినాయక్ అకాల మరణంపట్ల చింతిస్తూ బుధవారం వారి స్వగ్రామం కొడకండ్ల మండలం మొండ్రాయి గిర్నితండాలో బీజేపీ నేతలు వారి తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. అనంతరం బీజేపీ రాష్ట్రనాయకులు పెదగాని సోమయ్య విలేకరులతో మాట్లాడుతూ మెడికో విద్యార్థి ప్రీతినాయక్ బంగారు భవిష్యత్‌ను బుగ్గిపాలుచేసిన పాపం కేసీఆర్ సర్కారుదేనని, వెంటనే ప్రభుత్వం స్పందించి ఉంటే ఇంత దారుణం జరిగేది కాదన్నారు. ప్రభుత్వం సిట్టింగ్‌జడ్జితో విచారణ జరిపి ర్యాగింగ్ పేరుతో వేధించి ఆమె మరణానికికారకుడైన సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు సుంకరనేని కోటేశ్వర్, జిల్లానాయకులు పరుపాటి రాంమోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పులిగిల్ల ఉపేందర్, పల్లెకుమార్, బొచ్చుసురేష్, ధరావత్ రాయుడు, సాయి, ధరావత్ అజయ్ పాల్గొన్నారు.

జనగామ వార్త

## కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

**- ఎమ్మెల్యే రాజయ్య**

**రఘునాథపల్లి, మార్చి1 ప్రభాతవార్త :**



ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ విద్యకు ధీటుగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమాన్ని రూపొందించి అభివృద్ధి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మండలంలోని మండెలగూడెం గ్రామంలోగల మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలను తెలంగాణ ప్రభుత్వం 30లక్షల రూపాయలు వెచ్చించి తరగతి గదులలను, అంగన్‌వాడీ బిల్డింగ్ కూడా అభివృద్ధి చేయడం జరిగింది. బుధవారం మన ఊరు మనబడి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై తరగతి గదులను, అంగన్‌వాడీ భవనంను ప్రారంభించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పద్మజ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాల అనేది దేవాలయంతో సమానమని, నాటినుంచి నేటివరకు గురుదేవోభవ అని ఉపాధ్యాయులను దేవుళ్ళతో సమానంగా కొలుస్తారని అన్నారు. విద్యార్థులు నిరంతరం కృషి పట్టుదలతో చదివి పదవ తరగతి పరీక్షల్లో 10/10 ఉత్తీర్ణత సాధించి అటు పాఠశాలకు ఇటు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. విద్యార్థులు ఇప్పటినుంచే జీవిత లక్ష్యాన్ని ఏర్పర్చుకొని విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నతస్థాయికి చేరుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జనగామ జిల్లా జడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు బొల్లం అజయ్, సర్పంచ్ ఉత్తపు ఉమారాణి సత్యనారాయణ, మండల నోడల్ అధికారి రఘునందన్‌రెడ్డి, ఎంపీవో వెంకటేశ్వర్లు, పీఆర్‌డీఈ శ్రీనివాస్, ఇన్‌చార్జి ఏఈ సతీష్, ఎస్ఎంసీ చైర్మన్ ద్యాగల రాజన్న, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్, ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్, కోఆర్డినేటర్ నామాల బుచ్చయ్య, తాటికొండ వెంకటేష్, సోషల్‌మీడియా ఇన్‌చార్జి తిప్పారపు రమ్య, యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీష్‌గౌడ్ పాల్గొన్నారు.

## అమరుల ఆశయ సాధనకు కృషి

**పాలకుర్తి, మార్చి1 ప్రభాతవార్త :**
ఏబీసీడీ వర్గీకరణ లక్ష్యసాధనలో అమరులైన వారి ఆశయసాధనకోసం పోరాటం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. బుధవారం మండలకేంద్రంలో అమరవీరుల దినోత్సవం ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, వీహెచ్‌పీఎస్ అనుబంధ సంఘాలతో అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్రనాయకులు చెరిపల్లి యాదగిరిస్వామి, జలగం నరేష్, గుగ్గిళ్ల రాజు, కొమురయ్య, మంద వెంకన్న, నర్సయ్య, యాకయ్య, అనిల్, యాదయ్య పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులకు లాభదాయకం

**పాలకుర్తి, మార్చి1 ప్రభాతవార్త :**



ఆయిల్‌ఫామ్ సాగు రైతులకు లాభదాయకంగా ఉంటుందని వ్యవసాయశాఖ ఏడీఏ పరుశరాం అన్నారు. బుధవారం మండలంలోని హరిజన కాలనీ నరగామంలో మోహన్‌రావు సాగుచేసిన ఆయిల్‌ఫామ్ పంట మొక్కల ప్లాంటేషన్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఆయిల్‌ఫామ్ సాగు చేసుకోవాలని సూచించారు. ఈ ప్రాంతంలో రైతులు వరీ, పత్తి పంటలను ఎక్కువగా సాగు చేస్తున్నారని ఆయిల్‌ను ఎగుమతి చేసేందుకు ఆయిల్‌ఫామ్‌సాగు చేయాలని ఆయన అన్నారు. ఎకరానికి 57మొక్కలు నాటాలని, ఎస్సీ,ఎస్టీలకు వందశాతం, బీసీలకు 90శాతం, ఇతరులకు 80శాతం రాయితీతో డ్రిప్ అందచేస్తామన్నారు. ఒక్కమొక్కకు 20రూపాయల చొప్పున డీడీ చెల్లించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ బుర్కకుమారస్వామి, ఏవో వరలక్ష్మీ, ఏఈవో వెంకటేష్, ఏటీఎం మహేష్, ఫీల్డ్ ఆఫీసర్ వరుణ్ రైతులు పాల్గొన్నారు.




## 400లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

పలిమెల(కాటారం), మార్చి 1, ప్రభాతవార్త



మండలంలోని సర్వాయిపేట గ్రామంలో బెల్లం పానకం ధ్వంసం చేసి గుడుంబాను సీజ్ చేసినట్లు ఎస్ఐ అరుణ్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు సర్వాయిపేటలోని దుర్గం తింగమూర్తి ఇంట్లో తనిఖీలు నిర్వహించగా తయారు చేస్తున్న గుడుంబాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తెలిపారు. ఈతనిఖీలలో సుమారు 400లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పది లీటర్ల గుడుంబాను సీజ్ చేసి వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈతనిఖీలలో ఎస్ఐ అరుణ్‌తో పాటు స్పెషల్ పార్టీ సిబ్బంది ఉన్నారు.

## ప్రజా సౌకర్యార్థం ఖమ్మంపల్లి మీదుగా ఆర్టీసీ సేవలు

మల్హర్‌రావు, మార్చి 1, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్ల, పెద్దతూండ్ల, మల్లారం, రామాలకు వయా కొయ్యూరు నుండి నడిచే ఆర్టీసీ బస్సు దూరభారం కావడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దూరంభారం తగ్గించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు ఎగ్లాస్‌పూర్-ఖమ్మంపల్లి నుంచి మానేరు వంతెన మీదుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని పలువురు ప్రజలు ఎంపిపిని కోరారు. ఈమేరకు ఎంపిపి మల్హర్‌రావు మంథని ఆర్టీసీ డిపో మేనేజర్‌కు విజ్ఞప్తి చేయడంతో సానుకూలంగా స్పందించి బుధవారం వయా ఖమ్మంపల్లి మీదుగా ఇటీవల నూతనంగా నిర్మించిన వంతెన మీదుగా తాడిచర్ల, మల్లారం, పెద్దతూండ్ల గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించారు. ప్రయాణీకులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా బస్సు సౌకర్యానికి కృషి చేసిన ఎంపిపికి, డిపో మేనేజర్‌కు పలువురు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

మల్హర్‌రావు, మార్చి 1, ప్రభాతవార్త

మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన శేఖర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు, కాగా శేఖర్ కుటుంబాన్ని శ్రీగాయత్రి విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు బుధవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సంఘం తరపున రూ.2300లను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈపరామర్శలో అధ్యక్షులు నగునూరి రాజారాం, ఓదెల సమ్మయ్య, బ్రహ్మచారి, తిరుపతి, సదాశివ్, కృష్ణమూర్తి, రంగు హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## 'ఏఎన్ఎం కుటుంబానికి ఆర్థిక సాయం'

కాటారం, మార్చి 1, ప్రభాతవార్త



మండలకేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో గత 6ఏండ్లుగా పొరుగు సేవల సర్వీసు కింత ఏఎన్ఎంగా విధులు నిర్వహించిన పోరిక పావని ఇటీవల గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందింది. కళాశాల ఉపాధ్యాయ బృందం వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఏఎన్ఎం కే.శే.పావని భర్త సర్దార్ సింగ్‌కి రూ.10వేల నగదును కళాశాల సిబ్బంది అందజేశారు. ప్రిన్సిపాల్ హరిగొప్పుల రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ సిరిసిల్ల శ్రీనివాస్, ట్రైబ్, గ్లాట నాయకులు, కళాశాల ఉపాధ్యాయ కమిటీ జే.శ్రీలత, జి.రాకేష్, జి.హరిబూషణ్, బి.రాజు, ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లారంలో కంటి వెలుగుపై అవగాహన

మల్హర్‌రావు, మార్చి 1, ప్రభాతవార్త



మండలంలోని మల్లారం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమంపై ఇంటింటా తిరిగి అవగాహన కల్పించినట్లు ఐకేపి సిసి బట్టి రథన్ సింగ్ బుధవారం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటి వెలుగును అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంద నివారణే ధ్యేయంగా ప్రభుత్వం ముందు చూపుతో ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, కావున ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఐకేపి సీసీలు, సిఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్‌లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, రేషన్ డీలర్‌లు, విఆర్ఏలు పాల్గొన్నారు.

## చిదినేపల్లిలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

కాటారం, మార్చి 1, ప్రభాతవార్త



మండలంలోని చిదినేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ అంగర్గాం రాజమొగిలి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందించే క్రమంలో భాగంగా కంటి వెలుగును కార్యక్రమాన్ని పెట్టిందని కావున ప్రజలందరూ ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక, మాజీ సర్పంచ్ ఊర వెంకటేశ్వర రావు, పంచాయతీ కార్యదర్శి దేవేందర్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి

మొగుళ్లపల్లి, మార్చి 1, ప్రభాతవార్త

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని నియోజకవర్గ ఇంచార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. మండలంలోని పర్లపల్లి, ములుకలపల్లి, కొరికిశాల, పోతుగల్లు గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు చెవ్వ శేషగిరి ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ములుకలపల్లి ఎంపిటీసీ, బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామచంద్రా రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మోరె రవీందర్ రెడ్డి, స్పోర్ట్స్ పర్సన్ పులి రత్నాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అన్నం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన రాష్ట్ర విద్యా పరిశోధన పరిశీలకులు

ఏటూరునాగారం, మార్చి 1, ప్రభాతవార్త:

రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా మండలి నుండి రాష్ట్ర పరిశీలకులు తిరుమల మనోహరా చారి , జిల్లా క్వాలిటి కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డితో కలిసి ఏటూరునాగారం మండల పరిధిలోని ఇప్పలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరియు నేతాజీ నగర్ ప్రాథమికోన్నత పాఠశాలతో పాటు ఏటూర్‌నాగారం కేజీబివి పాఠశాలలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక స్థాయిలో అమలు జరుగుతున్న మౌలిక భాషా, గణిత సామర్థ్యాల సాధన కార్యక్రమం (తొలిమెట్టు) కార్యక్రమ నిర్వహణ తీరును పరిశీలన చేశారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించాలని చెప్పారు. ప్రతి నెల మూడవ శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతి గురించి చర్చించాలని సూచించారు. నెల వారి పరీక్షలు నిర్వహించి ఫలితాలను నమోదు చేయాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని విద్యార్థులను దత్తత తీసుకొని పర్యవేక్షణ చేయాలని చెప్పారు. అదే విధంగా విద్యార్థులకు స్నాక్స్ అందజేయాలని కోరారు. నూతన ప్రశ్నా పత్రం పైన విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల తొలి మెట్టు నోడల్ అధికారి సూర్య నారాయణ, తొలిమెట్టు రిసోర్స్ పర్సన్ రవీందర్‌లు పాల్గొన్నారు.

## సబ్సిడీ మోటర్ల దరఖాస్తు గడువు పెంపు

నల్లబెల్లి, మార్చి 1, ప్రభాతవార్త



ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ మోటర్ల దరఖాస్తు ఆహ్వానం ఈ నెల 10 వరకు పొడిగించినట్లు ఈ అవకాశాన్ని అన్నదాతలు సద్వినియోగ పర్చుకోవాలని మండల వ్యవసాయాధికారి ఆర్.పరమేశ్వర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అందించే సబ్సిడీ మోటర్లకు సంబంధించిన దరఖాస్తుల ఆహ్వానం గత నెల 28 వరకు చివరి తేదీ ఉండగా మరోమారు ప్రభుత్వం ఈ నెల మార్చి 10వ తేది వరకు గడువు పెంచిందని ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగ పర్చుకొని సంబందిత హెచ్‌పి మోటర్లకు సంబంధించిన ధరలో 50 శాతం రూపాయలు డీడీ తీయడంతో పాటు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన మండల రైతులను కోరారు. ఈ కార్యక్రమం ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ, సంయుక్తంగా నిర్వహిస్తుందన్నారు.

## విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత

చెన్నారావుపేట, మార్చి 1, ప్రభాతవార్త

పదో తరగతి విద్యార్థులకు బుదవారం పరీక్షా సామాగ్రిని అందించారు. వార్షిక పరీక్షలు మరో నెల రోజులలో జరుగనుండగా ముందస్తుగా చెన్నారావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లీడ్ లైబ్రెరి ఫౌండేషన్ అధ్యక్షులు కాసుల రవికుమార్, షిల్ప జగదీష్, ములుకల సాంబయ్యల ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా సామాగ్రితో పాటు ఇంగ్లీషు గ్రామర్ పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు సమయాన్ని వృదా చేయకూడదన్నారు. ఇంగ్లీషు గ్రామర్ పుస్తకాలు విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతాయన్నారు. విద్యార్థులకు తమవంతు సహకారం ప్రోత్సాహం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రజిని, ఉపాధ్యాయులు కిషోర్, శ్రీనివాస్‌రెడ్డి, అనుపమ, నిర్మలదేవి, విజయలక్ష్మి, సరోజన సిఆర్‌పి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థుల రికార్డుల పరిశీలన

చెన్నారావుపేట, మార్చి 1, ప్రభాతవార్త

పదో తరగతి విద్యార్థుల రికార్డుల పరిశీలన బుదవారం చేపట్టారు. వార్షిక పరీక్షలు ఏప్రిల్ 3 నుండి జరుగనున్నాయి. ఇందులో భాగంగానే జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ఎంఇవో రత్నమాల ఆధ్వర్యంలో బృందం సభ్యులు మండలంలోని సిద్దార్థ, గుడ్‌షఫార్డ పాఠశాలలను సందర్శించారు. విద్యార్థుల ఇంటర్నల్ మార్కులకు సంబందించిన పార్మెటీవ్ కో కరికులర్ రికార్డులను నిశితంగా పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సలహాలు, సూచనలు అందించారు. ఈ ఇంటర్నల్ మార్కులను ఈ నెల 8 లోపు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, జగన్మోహన్, ఇంద్రకర్ణాకర్‌రెడ్డి, సంతోష్‌కుమార్, రవిందర్, కర్ణాకర్‌రెడ్డి, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలు సమన్వయం పాటించాలి

**నేటి నుండి 144 సెక్షన్ అమలు**

**శాంతి భద్రతలకు విఘాతం**

**కల్గిస్తే చర్యలు**

**జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి**



*భూపాలపల్లి, మార్చి01, ప్రభాతవార్త*

జిల్లాలో రాజకీయ పార్టీలు సమన్వయం పాటించాలని, ప్రజలను ఇబ్బంది పెట్టే ఏ విధమైన బల ప్రదర్శనకు దిగితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి వెల్లడించారు. బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భూపాలపల్లి పట్టణంలో గురువారం నుండి 144 సెక్షన్ అమలు చేయటం జరుగుతుందని, ఇందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. వారం రోజుల పాటు 144 సెక్షన్ అమలు జరుగనుండగా గుంపులు, గుంపులుగా ఎవరూ ఉండరాదని, జన జీవనానికి ఇబ్బంది కలిగించవద్దని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా రాజకీయ పార్టీల నాయకుల సవాళ్లకు, బహిరంగ చర్చలకు పోలీసు శాఖ అనుమతి లేదని స్పష్టం చేశారు. మంగళవారం ఇరు పార్టీల మధ్య జరిగిన గొడవలు, దాడుల విషయంలో రెండు పార్టీల మీద కేసులు నమోదు చేశామని, ప్రజా శ్రేయస్సు దృష్ట్యా బహిరంగ ప్రదేశంలో చర్చలకు ఎవరికి అనుమతిలేదని అన్నారు. జిల్లా కేంద్రంకు ఇతర ప్రాంతాల నుండి పలు అవసరాల నిమిత్తం ప్రజలు వస్తారని వారికి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల శ్రేయస్సు పోలీసులు అభిమతమని ఎస్పీ పేర్కొన్నారు.

# ప్రతిపాదించిన వారిపై పట్టింపులేదా...?

*భూపాలపల్లి, మార్చి01, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలో సింగరేణి యాజమాన్యం నూతనంగా నిర్మించిన 994 క్వార్టర్స్‌కు పేరు ప్రతిపాదించిన వారికి సరైన గుర్తింపు లేదని కేటికే 1వ గనికి చెందిన ఓవర్‌మెన్ గడిపే చక్రపాణి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ కేటికే 8 ఇంక్లయిన్ సమీపంలో 994 డబుల్ బెడ్ రూం క్వార్టర్స్‌ను ఇటీవల నిర్మించటం జరిగిందని అన్నారు. నూతనంగా నిర్మించిన క్వార్టర్స్‌కు పేరు విషయంలో సింగరేణి సంస్థ ఉద్యోగుల నుండి సలహాలు ఇవ్వాలని కేటికే 1వ గని వద్ద గత ఏడాది జూన్ 23న నోటీస్ వేసిందని అన్నారు. అదే నెలలో 30వ తారీఖులోపు ప్రతిపాదిత పేరును క్లుప్తంగా అందజేయాలని సూచించారని అన్నారు. ఉత్తమ పేరు ప్రతిపాదించిన ఉద్యోగికి రూ. 10 వేల నగదు ఇవ్వటం జరుగుతుందని ప్రకటించారని తెలిపారు. నూతనంగా నిర్మించిన 994 క్వార్టర్స్‌కు రామప్ప కాలనీ పేరు పెట్టాలని ప్రతిపాదించి గని మేనేజర్‌కు క్లుప్తంగా రాసి ఇచ్చామన్నారు. కాగా కాలనీకి రామప్ప కాలనీగా ఇటీవల నామకరణం చేసి తెలంగాణ మంత్రులు, సింగరేణి సంస్థ సీఎండీ, డైరెక్టర్‌లు ప్రారంభోత్సవం చేశారని వెల్లడించారు. కానీ ఇప్పటి వరకు రామప్ప కాలనీ నామకరణం చేసిన తనకు ఎటువంటి గుర్తింపు ఇవ్వటం లేదని, ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించాలని గడిపే చక్రపాణి కోరారు.

# సంస్థ మనుగడకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**ఏరియా జీఎం బళ్లారి**

**శ్రీనివాసరావు**



*భూపాలపల్లి, మార్చి01, ప్రభాతవార్త*

యాజమాన్యం నిర్ధేశించిన ఉత్పత్తి పెంపునకు ప్రతి ఉద్యోగి సహకరించాలని, సింగరేణి మనుగడకు కృషి చేయాలని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. భూపాలపల్లి ఏరియాలోని గనులలో ఓసీపీ 02లో 5 వేల టన్నుల ఉత్పత్తి జరుగుతుందని, కేటికే ఓసీపీ 03లో భూసేకరణ విషయంలో కొంత మేర ఉత ్పత్తి ఆశించిన మేరకు చేయలేక పోయామని అన్నారు. అంతే కాకుండా కార్మికులు తరచుగా గైరా ్హజర్ అవుతున్నందున నిర్ధేశిత లక్ష్యంకు దూరంగా ఉన్నామన్నారు. గైర్హాజర్ విషయంలో కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించినప్పటికి వారి విధానంలో మార్పు రావటం లేదని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా రక్షణ పరంగా తగు చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి రోజు షిప్టు సమయంలో రక్షణ విషయంలో అవగాహన కల్పించటం జరుగుతుందని అన్నారు. వాస్తవానికి రక్షణ విషయంలో యాజమాన్యంతో పాటు కార్మికులు సైతం భాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఏరియాలో హెల్మెట్ ధరించిన వారిని మాత్రమే విధులకు అనుమతి ఇవ్వటం మూలంగా ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పట్టాయని అన్నారు. గత నెల జనవరి మాసంలో భూపాలపల్లి ఏరియాలో ఫిబ్రవరి నెలలో 4.78 లక్షల టన్నులు ఉత్పత్తి చేయాలని లక్ష్యం కాగా 2.74 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 57 శాతం నమోదు చేయటం జరిగిందని అన్నారు.

# ఆధారాలతో సహా నిరుపిస్తా

**బహిరంగ చర్చకు సిద్ధం**

*భూపాలపల్లి, మార్చి01, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి భూకబ్జాలు, అవినీతి, అక్రమాలపై ఆధారాలతో సహా నిరూపిస్తామని దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు సవాల్ విసిరారు. పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంఎల్ఎ చేసిన అక్రమాల విషయంలో తన వద్ద పూర్తి సాక్ష్యాదారాలు ఉన్నాయని, అవినీతి పరుడు కాదని నిరూపించుకోవాలంటే బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మీడియా ముందు 11 గంటలకు హాజరు కావాలని అన్నారు. టీపీసీసీ అద్యక్షుడు రేవంత్‌రెడ్డి సభకు అశేష ప్రజానికం హాజరు కాగా తట్టుకోలేని



ఎంఎల్ఎ తన అనుచరులతో టమాట, కోడిగుడ్లుతో దాడులు చేయించారని ఆరోపించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరు సభ నిర్వహించుకునే హక్కు ఉందని, ఇలా దాడులు చేయటం పట్ల తీవ్రంగా ఖండించారు. సభకు హాజరై తిరుగు ప్రయాణంలో వెళుతున్న క్రమంలో గాంధీనగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రామన్నగూడెంకు చెందిన బదావత్ చందు మృతి చెందటం జరిగిందని, ఆయన మృతి పట్ల ప్రగాడ సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబానికి కాంగ్రేస్ పార్టీ తరపున లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు సత్యనారాయణరావు ప్రకటించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, నాయకులు పిప్పాల రాజేందర్, బుర్ర కోరయ్య, అంబాల శ్రీనివాస్, ఉడుత మహేందర్, తోట రంజిత్, రజనీకాంత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఎస్ఆర్ డిజిలో జాతీయ సైన్స్‌ఫేయిర్ దినోత్సవం

*భూపాలపల్లిరూరల్, మార్చి01, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని ఎస్ఆర్ డిజి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల పరిశోధనాత్మక నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంకు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై విద్యార్థులు చేసిన ప్రదర్శనలను చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దిడ్డి సంజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వికలాంగులకు బస్ పాస్ మేళా

*భూపాలపల్లి, మార్చి01, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఆర్టీసి డిపోలో వికలాంగులకు బస్ పాస్‌లను అందజేయటంలో భాగంగా పాస్ మేళా నిర్వహించటం జరుగుతుందని డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా బస్ పాస్ పొందువారు సదరన్ సర్టిఫికెట్ కలిగి వివిధ విభాగాల్లో తగిన అంగవైకల్యం శాతం కలిగి ఉండాలని సూచించారు. బస్ స్టేషన్‌లోని బస్ పాస్ కౌంటర్‌లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పాస్‌లను తీసుకొని అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు వికలాంగులకు బస్ పాస్ మేళా

*భూపాలపల్లి, మార్చి01, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఆర్టీసి డిపోలో వికలాంగులకు బస్ పాస్‌లను అందజేయటంలో భాగంగా పాస్ మేళా నిర్వహించటం జరుగుతుందని డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా బస్ పాస్ పొందువారు సదరన్ సర్టిఫికెట్ కలిగి వివిధ విభాగాల్లో తగిన అంగవైకల్యం శాతం కలిగి ఉండాలని సూచించారు. బస్ స్టేషన్‌లోని బస్ పాస్ కౌంటర్‌లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పాస్‌లను తీసుకొని అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పట్టణంలో ద్విచక్ర వాహనం చోరి

*భూపాలపల్లిరూరల్, మార్చి01, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలో ద్విచక్రవాహనం చోరికి గురైంది. ఆదివారం రాత్రి 9 గంటలకు విద్యుత్ శాఖ ఉద్యోగి మేరుగు మహేష్ పట్టణంలోని ఓ షాప్ ముందు పర్సర్ బైక్ ఏపి 36 ఏఎక్స్ 0217 పార్క్ చేసి రెండు నిమిషాల్లో వచ్చే సరికి చోరికి గురైంది. వెంటనే పాన్‌షాప్ ముందు గల సీసీ కెమెరాను పరిశీలించగా చోరికి గురయినట్లు గుర్తించి పోలీస్‌లకు పిర్యాదు చేశాడు. ఈ మేరకు సీసీ కెమెరా ఆదారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా పట్టణంలో వరుసగా ద్విచక్రవాహనాలు చోరికి గురువుతున్నాయని వాపోతున్నారు.

## నమ్మకం నాణ్యత వ్యాపార అభివృద్ధికి ఆయువుపట్టు

**-ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే**

*పరకాల, మార్చి 1, ప్రభాతవార్త*

నమ్మకం నాణ్యతతో కూడిన వ్యాపారం అభివృద్ధికి ఆయువుపట్టు అని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. బుదవారం కటాక్షపూర్ గ్రామంలో ఇండియాన్ కంపెనీ వారి కేదారేశ్వర పెట్రోల్, డిజిల్ ఫిల్లింగ్ స్టేషన్‌కు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారునికి ప్రమాణికతో కూడిన నాణ్యతను అందించినప్పుడే మనపై నమ్మకం కదురుతుందని తద్వారా వ్యాపారం అభివృద్ధి చెందుతుందని పెట్రోల్ బంక్ నిర్వాహకులు శ్రావణ్, పుల్యాల రగుపతిరెడ్డి, జార్జీలకు సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొల్లోజు కుమారస్వామి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ కెనాల్‌లో గల్లంతైన విద్యార్థి శవం లభ్యం

## -శోకసముద్రంలో తిరుమలాపురం గ్రామస్థులు

కురవి, ,ప్రభాతవార్త:

ఎస్సారెస్పీ కెనాల్‌లో ప్రమాధవశాత్తు జారిపడి గల్లంతైన విద్యార్థి బుధవారం మొద్దులగూడెం శివారు బేగావత్ తండా సమీపాన తాళ్లసంకీస వెళ్లే బేగావత్ తండా వద్ద బాలుని మృతదేహం లభ్యమైంది. విద్యాబుద్దులు నేర్చుకొని ఇంటికి వెళ్లాల్సిన విద్యార్థి బహిర్భుకై బయటకు వెళ్లి ప్రమాధవశాత్తు కురవి శివారు ఎస్సారెస్పీ కెనాల్‌లోమంగళవారం గల్లంతైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అప్రమత్తమైన అధికార యంత్రాంగం ఎస్సారెస్పీ కెనాల్‌లో గల్లంతైన విద్యార్థి కోసం రెయింబవళ్లు శ్రమించి గత ఈతగాళ్లతో వెతికించిన చివరకు



అధికారులకు నిరాశే ఎదురైంది. కురవి మండలం తిరుమలాపురం గ్రామానికి చెందిన ఉల్లేందుల మురళి ప్రమాధవశాత్తు ఎస్సారెస్పీ కెనాల్‌లో పడడంతో తిరుమలాపురం గ్రామ ప్రజలు భయాందోళనలకు గురై విద్యార్థి మృతి పట్ల గ్రామం శోకసముద్రంలో మునిగిపోయింది. తిరుమలాపురం గ్రామానికి చెందిన ఉల్లేందుల స్వరూప-రాజులకు ఇద్దరు కుమారుల సంతానం. పెద్దవాడైన మురళి కురవి హైస్కూల్ నందు 7వ తరగతి విద్యను అభ్యసిస్తున్నాడు. చిన్నవాడైన మహేష్ తిరుమలాపురం గ్రామంలో 5వ తరగతి చదువుతున్నాడు. బహిర్భూమికి వెళ్లిన మురళి ఎస్సారెస్పీ కెనాల్‌లో మంగళవారం గల్లంతై బుధవారం శవమై తేలిఆడింది. మృతదేశాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి అనంతరం కుటుంబ సభ్యులకు అందజేశారు.

-అధికారుల శ్రమ వృధా: కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో కొమురయ్య పర్యవేక్షనలో కురవి తహశీల్దారు ఇమ్మానుయెల్, ఎంపిడివో పద్మ, పలువురు ప్రభుత్వ అధికారులు శ్రమించి ఎంతో కష్టపడినా, గత ఈతగాళ్లతో వెతికించినా ఆచూకి లభించకపోవడంతో వారు నిరాశ్రయులుగా వెనుదిరిగారు.

## దివ్యాంగుల రుణాల దరఖాస్తు గడుపు పెంపు

మహబూబాబాద్,మార్చి01,ప్రభాతవార్త:

దివ్యాంగులు ఉపాధి నిమిత్తం రుణాల కోసం ధరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 6వరకు పొడగించినట్లు స్త్రీ,శిశుసంక్షేమ,దివ్యాంగ వయోవృద్దుల శాఖ జిల్లా అధికారి పి.నర్మద బుధవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఫిబ్రవరి 28వరకు చివరితేదీగా నిర్ణయించగా కొంతమంది దివ్యాంగుల అభ్యర్ధనలను దృష్టిలో ఉంచుకొని ఈ నెల 6వ తేదీ వరకు పొడగించడం జరిగిందని తెలిపారు.

## కేంద్రప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలి



కురవి,మార్చి1,ప్రభాతవార్త:

కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని సంఘం మండల అధ్యక్షుడు ఇర్రి సుధాకర్ అన్నారు. బుధవారం మండలంలోని మోద్గులగూడెం గ్రామంలో భవన నిర్మాణ కార్మికసంఘం మండల నాయకులతో మొద్దులగూడెంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రైవేట్ రంగాన్ని ప్రొత్సహిస్తున్న కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా ఉండి పోరాడాలని ఈ నెల 17న మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో నిర్వహించి మహసభలను కార్మికులందరు ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ జిల్లా మహాసభకు రాష్ట్ర నాయకులు తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పొతుగంటి మల్లయ్య, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరికలు



మహబూబాబాద్,మార్చి01,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ది కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం అయోద్య గ్రామ మాజీ సర్పంచ్ దుండి శ్రీనివాస్, మాజీ గ్రామపార్టీ అధ్యక్షుడు దుండి వెంకటేశ్‌లు బీఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పార్టీ క్యాంపు కార్యాలయంలో వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమప పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి భారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటామని వారికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు కో ఆర్డినేటర్ యాస వెంకట్‌రెడ్డి, జిల్లా నాయకులు రావుల రవిచందర్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ నాయిని రంజిత్, వర్కింగ్ ప్రసిడెంట్ అశోక్, సర్పంచ్‌లు కోల సత్యం, రాజు, నాగయ్య, ఉప్పలయ్య, పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ



గార్ల, మార్చి1 ప్రభాతవార్త:

మండల పరిధి చిన్నకిష్టాపురం పంచాయితీ నందు భారతరాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టకు బుధవారం ఎంపిపి మూడ్ శివాజీచౌహాన్ ముఖ్యఅతిధిగా పాల్గొని బిఆర్ఎస్ పార్టి మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అద్యక్షులు వాంకుడోత్ మంగిలాల్, తహశీల్దార్ రాములతో కలిసి భూమిపూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రక్షణగా సూచించిన హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరు ఐక్యంగా పోరాడాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం యువత, ప్రతిఒక్కరు ఆయన సూచించిన బాటలో నడిచి కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ ఈ.రాము, బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా, మండల అద్యక్షులు వాంకుడోత్ మంగిలాల్, అశోక్, బాలాజీతండా సర్పంచ్ రత్నావత్ శంకర్, వార్డుసభ్యులు బీక్యా, పంచాయితీ కార్యదర్శి బాదావత్ సరిత, గ్రామపెద్దలు గంగావత్ హరినాయక్, కిషన్‌నాయక్, మాన్‌సింగ్, బలరాం, ఫూల్‌సింగ్, భిక్షపతి, తదితరులున్నారు.

## ఓర్వలేకనే రేవంత్‌పై దాడులు



గార్ల, మార్చి1 ప్రభాతవార్త:

హాత్‌సే హాత్ జోడోయాత్ర పాదయాత్రలో కాంగ్రెస్‌పార్టి రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి ప్రజలు పడుతున్న బ్రహ్మరథాన్ని ఓర్వలేకనే టిఆర్ఎస్ గుండాలు దాఢులుకు పాల్పడుతున్నారని దాఢిని తీవ్రంగా ఖండిస్తున్నామని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్ అన్నారు. బుధవారం స్థానిక పార్టి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశంలో వారు మాట్లాడుతు రాహుల్‌గాంధి భారత్ జోడోయాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన పాదయాత్ర విజయవంతం తదుపరి కొనసాగింపుగా హాత్‌సే హాత్ జోడోయాత్రలో భాగంగా భూపాలపల్లిలో జరిపిన పాదయాత్ర కార్నర్ పాయింట్‌లో టిఆర్ఎస్ సంబందితులు దాఢిచేయడం హేయమైన చర్యన్నారు. మొన్న హన్మకొండలో కాంగ్రెస్‌పార్టి నాయకులు పవన్‌పై దాఢి, నిన్న భూపాలపల్లిలో దాఢికి పాల్పడటం కాంగ్రెస్‌పార్టికి పెరుగుతున్న ప్రజాధరణను తట్టుకోలేకనే ఓటమి భయంతో దాఢులకు పాల్పడుతున్నారని, రేవంత్‌రెడ్డి పాదయాత్రను ఏశక్తి ఆపలేరన్నారు. ఈకార్యక్రమంలో పార్టి మండల నాయకులు పోలంపల్లి భిక్షపతి, ఎర్రగడ్డ శ్రీనివాస్‌యాదవ్, గోసు నగేష్‌యాదవ్, మోహన్‌నాయక్, దీకొండ రాము, అస్మత్, తదితరులున్నారు.



## నష్టం కలిగించే నూతన చట్టాన్ని రద్దుచేయాలి



డోర్నకల్,మార్చి01,ప్రభాతవార్త:

ఐసిడిఎస్‌కు నష్టం కలిగించే నూతన విద్యాచట్టాన్ని రద్దుచేయాలని బుధవారం తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ వెల్ఫర్స్ యూనియన్ సీఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు, నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం తెచ్చిన నాలుగు లెబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని, సుప్రింకోర్టు తీర్పు ప్రకారం జీతంలో సంగం పెన్షన్ ఇవ్వాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి హెల్పర్స్‌ను నియమించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించి అంగన్‌వాడీలపై వేదింపులు, సంబందంలేని పనుల ఒత్తిడిలను ఆపాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి దాసరి మల్లేషం, అంగన్‌వాడీలు సరోజ పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్‌పై సర్పంచ్ అత్యాచారయత్నం

### -కురవి పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదు

మహబూబాబాద్ రూరల్,మార్చి01,ప్రభాతవార్త:

గ్రామానికి పెద్ద దిక్కుగా ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేవిధంగా ఉండే సర్పంచే ఆకృత్యాలకు పాల్పడ్డ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి.. మహబూబాబాద్ మండలం మాధాపురం గ్రామ శివారు ఇస్లావత్ తండ గ్రామపంచాయతీ సర్పంచ్ నరేష్ అదే తండాకు చెందిన మహిళ అయిన ఉపసర్పంచ్ తన వ్యవసాయ పొలంలో పనులు చేస్తుండగా అత్యాచారయత్నానికి పాల్పడినట్లు ఉపసర్పంచ్ భర్త గత నెల 28న కురవి పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు. దీంతోపాటు సర్పంచ్ కుటుంబ సభ్యులు కూడా ఉపసర్పంచ్ కుటుంబ సభ్యులపై పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ఇది ఇలా ఉండగా బుధవారం ఉపసర్పంచ్ సర్పంచ్‌పై ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు కురవి ఎస్సై రాము తెలిపారు.

## మహిళ దినోత్సవ వారోత్సవాలను జయప్రదం చేయాలి



మహబూబాబాద్,నెహ్రూసెంటర్,మార్చి01,ప్రభాతవార్త:

స్త్రీ,పురుష సమానత్వంకై పురుషాధిపత్యాన్ని స్వీకరిస్తున్న మనువాదానికి వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని పివోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బోమ్మనపోయిన అనసూయ పిలుపునిచ్చారు. బుధవారం బట్టు అంజయ్యభవన్‌లో జిల్లా ఉపాధ్యక్షురాలు మంద పద్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. 1910లో క్లారా జెట్కిన్ నాయకత్వంలో జరిగిన రెండవ అంతర్జాతీయ సోషలిస్టు మహాసభలో ఈ అంశాన్ని చర్చించి 1908మార్చి నాటి పోరాట స్ఫూర్తిని ప్రపంచమంతా వ్యాప్తిచేసే లక్ష్యంతో ఆరోజును అంతర్జాతీయ మహిళ పోరాట దినంగా ప్రకటించిందని అదేస్ఫూర్తితో పురుష ఆధిపత్యతకు వ్యతిరేకంగా మార్చి 1నుండి వారోత్సవాలను జరుపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొల్లం సోమక్క, సోమ రజిత, ఎండి కవిత, దుర్గ,రమణమ్మ,కవిత తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు మద్యం విక్రయం

- -బీరుపై రూ.20,క్వార్టర్‌పై రూ.15కు బెల్టులకు విక్రయం
- -హోల్‌సెల్,రిటేల్ కౌంటర్లతో విక్రయాలు
- -మామూళ్ళ మత్తులో అధికారులు
- -ధరలు నియంత్రించాలంటున్న మద్యం ప్రియులు
- -షాపుల్లో దొరకనిసరకు బెల్టుల్లో ఎక్కడిది..?

నర్సింహులపేట, మార్చి 1, ప్రభాతవార్త:




మండల కేంద్రంలోని న్యూశబరి వైన్సు ముందు మద్యం ప్రియులు అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని, తాము అడిగిన మద్యం లేదంటున్నారని,బీరుపై రూ.20, క్వార్టర్‌పై రూ.15కు బెల్టులకు విక్రయం చేస్తున్నారని ఆందోళన చెపట్టారు. మండల కేంద్రంలో రెండు బ్రాండీషాపులు ఉండగా అందులో ఒక్క దుఖానంలో పనికిరాని మద్యం బ్రాండ్లు, మరో షాపులో అసలైన మద్యం బ్రాండ్లను ఉంచుకుని బెల్టుషాపులకు అడిగినంత ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. మండలంలోని బక్కతండాలో సోమవారం గ్రామదేవత పండుగ జరిగింది. తండావాసులు రెండు రోజులుగా ఇవే బ్రాండి షాపుల్లో అధిక ధరలకు మద్యం కొనుక్కుంటున్నామని, ఇదే విదంగా పండుగ అయిపోయి తరువాత కూడ అధిక ధరలకు విక్రయిస్తుండటంతో కొపంతో ఆందోళన చేపట్టారు. షాపులను నియంత్రించాల్సిన అధికారులు బ్రాండిషాపుల వారు ఇస్తున్న మాముల్లతో నిద్రమత్తులో ఉండగా, షాపులవారు మాత్రం ప్రజల నుండి డబ్బులను గుంజుతున్నారన్నారు. ఇప్పటికైన అధికారులు షాపులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

### ఐబి మందు,బీర్లు దొరకవు :

- రేఖ రంగయ్య

హమాలీ కార్మికుడు



మండల కేంద్రంలో ఉన్న రెండు షాపుల్లో ఐబి మందు,బీర్లు దొరకవు వీటిని బెల్టు షాపులకు అధిక ధరలకు విక్రయిస్తూ, మాకు మాత్రం లేవంటున్నా రు.అధికారులు చొరు వచూపి ప్రభుత్వం అందించే అన్ని రకాల బ్రాండ్ల మద్యం ప్రభుత్వ ధరలకే విక్రయించేలా చర్యలు తీసుకో వాలన్నారు.

# చేయని పనులకు చెల్లింపులు... ప్రభుత్వ నిధులు దుర్వినియోగం

### -తక్షణమే విచారణ చేపట్టాలని డిమాండ్ : సర్పంచ్

నెల్లికుదురు, మార్చి 1, ప్రభాతవార్త

మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామంలో 15వ ఆర్థిక సంఘం ఎంపిటీసి నిధులు 2021..22 నుండి గ్రామపంచాయతీ అభివృద్ధికి కేటాయించిన నిధులను పనులు చేయకుండానే డబ్బులు డ్రా చేశారని గ్రామసర్పంచ్ చింతకుంట్ల యాకయ్య ఆరోపించారు. బుధవారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....ప్రభుత్వం నిబందనల మేరకు ఎస్టిమెట్ ప్రకారం పనులు చేయకపోవడమే కాకుండా, గ్రామంలోని శివాలయం నుండి పిట్టల యాకయ్య ఇంటివరకు సైడ్ కాలువ డ్రైనేజీ పనులు చేయకుండానే బిల్లులు కాజేశారన్నారు. బిల్లులు కాజేయటంతో ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేయడమే కాకుండా, అ..నిధులతో గ్రామంలో అభివృద్ధి చేయాల్సిన అభివృద్ధి కుంటుపడిందన్నారు. దీనితో గ్రామ ప్రజలకు తీవ్రనష్టం జరుగిం దన్నారు. అది కారులు తక్షణమే స్పందించి విచారణ చేపట్టి, పనులు చేయకుండానే బిల్లులు కాజేసిన వారిపై చట్టరీత్య చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిర్ర యాకాంతం గౌడ్, వార్డు సభ్యులు బొల్లు మురళి, కారెం ప్రశాంత్, ఉమేష్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకేరోజు ఐదుగురిని కరచిన కుక్కలు

### -వెంకటాపురంలో కుక్కల బెడద

తొర్రూరు రూరల్, మార్చి01, ప్రభాతవార్త



తొర్రూరు మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఒకేరోజు ఐదుగురిని కుక్కలు కరచిన సంఘటన బుధవారం చొటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన శీలం రాంబాయమ్మ, శీలం సమ్మన్న, జ్యోతి మరికొంత మందిని కుక్కలు గాయపరిచాయి. వారిని వెంటనే ఎంజీఎంకు తరలించారు. స్థానిక సర్పంచ్ శీలం లింగన్న వారిని పరామర్శించి ఆర్థికసాయం అంద జేశారు. అలాగే పశువు లను కూడా కరవడంతో గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో కుక్కల బెడద ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో సమస్య తీవ్రతరంగా మారింది. పట్టణంలోని కుక్కలను హోం క్వారంటెన్‌కు తరలించారు కాని గ్రామాలలో కుక్కలను అలాగే వదిలేయడంతో అవి గ్రామస్థులను గాయపరుస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు చొరవతీసుకొని కుక్కల బెడద నుండి తమను కాపాడాలని వేడుకుంటున్నారు.

# జోడో యాత్రను ఏ శక్తి ఆపలేదు : ఎస్సీసెల్

నెల్లికుదురు, మార్చి 1, ప్రభాతవార్త



తెలంగాణ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హాత్‌సేహాత్ జోడో యాత్రను ఏశక్తి అపలేదని కాంగ్రేస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎచ్ మల్లేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ...ఏఐసిసి నేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు జరిపి ప్రజాసమస్యలను తెలుసుకున్న క్రమంలో రాహుల్‌గాంధీని ఆదర్శంగా తీసుకుని తెలంగాణ పిసిసి నేత రేవంత్‌రెడ్డి ప్రజాసమస్యలను తెలుసుకుంటూ ప్రజల్లోకి వెళ్తున్న వైనాన్ని జీర్ణించుకోలేని భారసా నేతలు మంగళవారం భూపాలపెల్లిలో రేవంత్‌రెడ్డి పాదయాత్ర కార్నర్ సమావేశంలో మాట్లాడుతున్న సమయంలో సమయంలో భారసా కిరాయి గుండాలు జరిపిన దాడిని ఎస్సీ సెల్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రేవంత్‌రెడ్డి పాదయాత్రతో ప్రజల్లో కాంగ్రేస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక ఓటమి భయంతో ఈలాంటి చర్యలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. మేము కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలుగా భారసా సమావేశాలు అడ్డుకోవాలంటే ఒక్క సమావేశం కూడ జరుగదని, కాంగ్రేస్ పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టని, మీలాగ గుండాల పార్టీ కాదని, భారసా అంటే బందిపోట్ల పార్టీ అనేది నేడు నిజం అయిందన్నారు. భవిష్యత్ ఇలాంటి సంఘనలు పునరావృతం అయితే చూస్తూ ఊరుకోమని చర్యకు, ప్రతి చర్యగా గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు సలుగు పూర్ణచందర్, గ్రామపార్టీ అధ్యక్షులు పయ్యావుల బిక్షం, ఆకుల కోంరయ్య, గ్రామ కిసాన్‌సెల్ అధ్యక్షులు జగదీష్, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## గుంతలో ఇరుక్కుపోయి టిప్పర్ బోల్తా

నెల్లికుదురు, మార్చి 1, ప్రభాతవార్త



కేబుల్‌పైప్ లైన్ గుంతలో ఇరుక్కుపోయి టిప్పర్ బోల్దా కొట్టగా స్వల్ప గాయాలతో డ్రైవర్, క్లీనర్ సురక్షింతంగా బైట పడిన సంఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. వివ రాల్లో వెళితే...మండలంలోని బ్రిడ్జిదాటిన తరువాత ఆకేరువాగు శివారు బ్రాహ్మణకొత్తపెల్లికి వెళ్ళు దారిలో ఎదురుగా వస్తున్న కారుకు సైడ్ ఇచ్చేందుకు టిప్పర్ డ్రైవర్ కొద్దిగా రోడ్డు దిగడంతో అపక్కనే కేబుల్‌కోసం తవ్వి కందకం పూడ్చిన మట్టిలో టిప్పర్ దిగబడి బొల్దకొట్టింది. కేబుల్ విషయం పక్కన పెడితే కేబుల్ వేస్తున్నామని గ్రామాల్లో రోడ్డు పగులకొట్టి, రోడ్లను ధ్వంసం చేస్తూ తూతూ మంత్రంగా గుంతలను పూడ్చకుండా ప్రమాధాలకు కారకులౌతున్న కేబుల్ నిర్వాహాకులపై అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ ఫిర్యాదు చేయకపోవడం పట్టించుకోకపోవడంపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## విగ్రహాన్ని కూల్చినవారిపై చర్యలు తీసుకోవాలి

### -పీసీసీ సభ్యులు సోమేశ్వర్‌రావు

తొర్రూరు రూరల్, మార్చి01, ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని కూల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీపీసీసీ సబ్యులు సోమేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. బుధవారం డివిజన్‌కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లాలోని పెద్దవంగర మండలం అమృతాపురం గ్రామంలో వైఎస్సాఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం సిగ్గుచేటన్నారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలతోనే పేదలు లబ్ధిపొందుతున్నారన్నారు. తెలంగాణలో సంక్షేమ పథకాలు ఉన్నాయంటే రాజశేఖర్‌రెడ్డి పుణ్యమేనని, రైతులకు ఉచిత కరెంట్,రైతులకు రుణమాఫీ చేసిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డిదే అన్నారు. ఈ సమావేశంలో నాయకులు చెవిటి సుధాకర్, సోమ రాజశేఖర్, కందాడి అచ్చిరెడ్డి, శ్రీనివాస్, బిక్షం, దీకొండ శ్రీనివాస్, సమ్మయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి పంటలపై రైతులకు అవగాహన

నెల్లికుదురు, మార్చి 1, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని రైతు వేధిక భవనంలో రైతులకు యాసంగి పంటలపై రైతులకు అవగాహాణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి నెలకూర్తి రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.....ప్రస్తుతం రైతులు సాగుచేసుకుంటున్న వరిలో వచ్చే మొగిపురుగు, అగ్గితెగులు, ఎండుటాకు తెగుల్లతోపాటు వాణిజ్య పంటలు మొదలైన వాటిపై వచ్చే చీడపీడ తెగుళ్ళు వాటి నివారణ చేపట్టుకోవాల్సిన విధానంపై క్షుణంగా అవగాహాణ కలించామన్నారు. రైతులు వాణిజ్య పంటైన ఆయిల్‌ఫాం సాగువైపు మొగ్గుచూపి ఆర్థిక బలపడాలని సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రవీణ్, ఉద్యానవన అధికారి రాకేష్‌తోపాటు రైతులు పాల్గొన్నారు.

# గూడూరులో అంగన్వాడీల రాస్తారోకో

గూడూరు, మార్చి 1, ప్రభాతవార్త

ఐసిడిఎస్ రక్షణ, అంగన్‌వాడీ ఉద్యోగుల హక్కుల సాధన నినాదంతో అంగన్‌వాడీలు చేపట్టిన మూడు రోజుల సమ్మెలో భాగంగా బుధవారం గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. తొలుత అంగడి సెంటర్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీగా వచ్చిన అంగన్వాడీలు తమ డిమాండ్లతో కూడిన నినాదాలు చేసారు. అనంతరం మానవహారం గా ఏర్పడి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు ప్రాజెక్టు అధ్యక్షురాలు తిరుపతమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులు సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరిని ప్రదర్శిస్తున్నాయన్నారు. నూతన జాతీయ విద్యా విధానం ద్వారా ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతున్నదన్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం కూడా వత్తాసు పలికే విధంగా వ్యవహరిస్తున్నదన్నారు. అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్లకు గౌరవ వేతనం కాకుండా కనీస వేతనం కల్పించడం, పెన్షన్ సౌకర్యం, ఉద్యోగ భధ్రత వంటి అంశాలను అమలు చేయడంలో ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఈ సమస్యల సాధనకై తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) మార్చి 1 నుండి



మూడు రోజుల పాటు సమ్మె చేపట్టేందుకు నిర్ణయించిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర కమిటి పిలుపు మేరకు తొలిరోజు రాస్తారోకో చేపట్టి నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్‌వాడీ ఉదో ్యగుల సమస ్యలు, డిమాండ్లు, హకు ్కల పట్ల సానుకూలంగా స్పందించి తగిన చర ్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రాజెక్టు లీడర్లు రఫియాబేగం, స్వరూపరాణి, సరస్వతి, పద్మ, విజయ, శహీదాబేగం, సమ్మక్క, దుర్గాభవాని, అనిత, పారిజాతం,

# రక్షిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలి



నర్సంపేట, మార్చి 1, ప్రభాతవార్త

రక్షిత కుటుంబానికి జయముఖి యాజ మాన్యం మానవ దృక్పథంతో ఆర్థిక సహాయం చేయాలని కళాశాల ముందు ధర్నా, ఆర్డీవో కార్యాలయంలో డీటీ ద్వారా వరంగల్ జిల్లా కలెక్టర్‌కి ఎడ్యూకేషన్ కన్వీనర్ లింబాద్రిలకు విన తిపత్రాన్ని ఎబిఎస్ఎఫ్, డీవైఎఫ్ఐ, ఏఐఎం డీఎస్, టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో దినేష్, రాకేష్, కార్తిక్, దేవ ప్రశాంత్, రవీందర్, కృష్ణ, ప్రమోద్, రఘు, వినయ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

చెన్నారావుపేట, మార్చి 1, ప్రభాతవార్త

అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య అన్నారు. ఈ మేరకు కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగగిరి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 289లో 13 ఎకరాల పది గుంటల భూమి ఉందన్నారు. దీనిపై సంబందిత అధికారులు సర్వే చేపట్టి హద్దులు గుర్తించాలన్నారు. ఇందులో గుడిసెలు వేసుకున్న వారికి జీవో 58 ప్రకారం పట్టాలు ఇవ్వాలన్నారు. లేని పక్షంలో ఈ భూమి అన్యాక్రాంతం అయ్యే పరిస్థితి ఉందన్నారు. గుట్టుచప్పుడుగా భూములు కబ్జా చేస్తున్నందున ప్రభుత్వ యంత్రాంగం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నమిండ్ల స్వామి, మండల కార్యదర్శి మొగులోజు శారధ, మాదారపు కేశవులు, నూనె



మల్లికాంబ, స్వామి, రవి, శ్రీను తదితరులు ఉన్నారు.

# అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సమ్మె




ఏటూర్‌నాగారం, మార్చి 1, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్నటువంటి అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ మూడు రోజుల పాటు నిర్వహించ తలపెట్టిన సమ్మె పిలుపులో భాగంగా బుధవారం ప్రాజెక్టు కార్యాలయం ఎదుటు సమ్మె చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిఐటియూ జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్ హాజరై మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా అంగనవాడీల సమస్యలు పరిష్కరింబడటం లేదని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 70 వేల మంది పని చేస్తున్నారని, ఎక్కువ మంది 40 సంవత్సరాలు పని చేస్తున్నారని, వీరంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారేనని పేర్కొన్నారు. ప్రభుత్వం ద్వారా వీరికి అందాల్సినటువంటి ఈస్ఐ, పీఎఫ్‌లు, కనీస వేతనం,ఉద్యోగ భద్రత కనీస సౌకర్యాలు అందడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రాలలో ప్రభుత్వాలు అంగన్ వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్లు, పండుగ బోనస్‌లు,తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారని గుర్తు చేశారు. సీఎంకేసీఆర్ ప్రగతి భవన్‌లో సమావేశం ఏర్పాటు చేసి ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో అదే విధంగా సుప్రీం కోర్టు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెలో 2, 3 తేదీలలో వంట వార్పు కార్యక్రమానికి టీచర్లు,, హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు నాయకులు ఎం. పార్వతి, పి. లలితకుమారి, ఆర్. నాగలక్ష్మీ, వై. లక్ష్మీ, జి. రమాదేవి, బి. పుష్ప, వరలక్ష్మీ, వై. లక్ష్మీ, జి. ఇంద్ర, బి. లక్ష్మీ, పి. సుజాత, సమ్మక్క, ఎల్. అహల్య, బి. కౌసల్య, బి. స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి



గూడూరు, మార్చి 1, ప్రభాతవార్త

రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కెసిఆర్ ప్రభుత్వం పని చేస్తున్నదని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముక్కా లక్ష్మణ్‌రావు అన్నారు. మండలంలోని బొద్దుగొండ గ్రామంలో కంటి వెలుగు రెండవ దశ కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామంలోని రైతువేదిక భవనంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇంటి ముందుకే వెళ్లి కంటి వైద్యం అందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ లక్ష్యాన్ని వివజయవంతం చేసేందుకు సహకరించాలని కోరారు. బొద్దుగొండ గ్రామంలో ఐదు రోజుల పాటు కంటి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. కంటి వెలుగు శిబిర ప్రారంభ కార్యక్రమాన్ని ఒక పండుగలా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గజ్జి యాకయ్య, ఉపసర్పంచ్ వాసం వెంకన్న, వార్డు సభ్యులు, గ్రామ యువకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సాయం

గూడూరు, మార్చి 1, ప్రభాతవార్త

గూడూరు పట్టణంలోని ముస్లిం వీధికి చెందిన గాజుల బూబమ్మ అనే వృద్ధురాలు ఇటీవల మృతి చెందగా స్థానిక సర్పంచ్ రమేష్‌నాయక్ ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారిది నిరుపేద కుటుంబం కావడం వల్ల కొంత ఆర్థిక సాయంతో పాటు బియ ్యం అందజేసారు.

**విశ్రాంత ఉపాధ్యాయుడి ఆధ్వర్యంలో....**

మృతురాలు బూబమ్మ కుటుంబ సభ్యులను గూడూరుకు చెందిన వి శ్రాంత ఉపాధ్యాయుడు నాయిని వెంకటేశ్వర్లు కూడా స్థానిక మాలమహానాడు నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి రూ. 3వేల ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో చీదురు వెంకన్న, ఎడ్ల రమేష్, విజయ్ పాల్గొన్నారు.

## రైతు బందు జిల్లా డైరెక్టర్‌కు పరామర్శ

చెన్నారావుపేట, మార్చి 1, ప్రభాతవార్త

మండలంలోని అక్కల చెడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రైతుబందు సమితి జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్‌ను నాయకులు బుదవారం పరా మర్శించారు. శ్రీనివాస్ తండ్రి సమ్మయ్య మంగళవారం అర్ధరాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న జడ్పి ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న అక్కడికి చేరుకొని మృతి పట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## గ్రామాల అంతర్గత రోడ్ల అభివృద్ధి

నల్లబెల్లి, మార్చి 1, ప్రభాతవార్త

గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కేసిఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని స్థానిక జడ్పిటిసి జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నాగరాజుపల్లి శివారు పంతులు పల్లి గ్రామంలో సర్పంచ్ గోనె శ్రీదేవి అధ్యక్షతన సీసీ రోడ్డు పనులను బుదవారం పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాగరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ.50లక్షల రూపాయలు మంజూరి అయినట్లు ఈ నిధులు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ద్వారానే మంజూరి అయ్యాయని అన్నారు. ప్రతి గ్రామం అన్ని విధాలుగా ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి చేయడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

# తిరుమలాయపల్లిలో లక్ష్మినరసింహస్వామి విగ్రహ ప్రతిష్టాపన

## చిన్నజీయర్‌స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు.. పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**రాయపర్తి, మార్చి 1, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిరుమలాయపల్లిలో శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో స్వామివారం వారి విగ్రహ ప్రతిష్టాపనోత్సవం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో త్రిదండి జిన్నజీయర్ స్వామి చేతుల మీదుగా ఘనంగా జరిగింది. ఈ రోజు ఉదయం నుండి యంత్ర ప్రతిష్టాపన, మూర్తిస్థాపన, ప్రాణ ప్రతిష్ట, ధ్వజ, స్తంభ, ఆలయ గోపురం ప్రతిష్ట ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాల వితరణ వంటి కార్యక్రమాలతో గ్రామంలో శ్రీలక్ష్మినరసింహ స్వామి విగ్రహపున: ప్రతిష్టాపన కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన జీయర్ స్వామి మాట్లాడుతూ ప్రతిష్టాపన పూర్తి కావడంతో ఇక శ్రీలక్ష్మి నరసింహస్వామి వారు ప్రజలకు దర్శనం ఇస్తారని చెప్పారు. అందు ఆ దేవుడిని దర్శించుకొని, తరించాలన్నారు. మన పాపాలు పోగొట్టి, పుణ్యాలు, కలిగించే వాడే దేవుడు. అందుకే దేవుడు అందరివాడు. దేవుని ముందు అందరు సమానులు కొత్త ప్రభుత్వం వచ్చాక దేవాలయాల జీర్ణోద్ధరణ, పునరుద్ధరణ బాగా జరిగింది. భక్తి ప్రచారం ఇంకా జరగాలి. దైవ సన్నిధి ఆనందాన్ని పెంచుతుంది. అందరికి పంచుతుంది. అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమానికి పూనుకున్న తిరుమలాయపల్లి గ్రామస్తులు అభినందనీయులు గ్రామస్తులు పునుకున్నారు. ప్రభుత్వం సహకరించింది. ఈ మహోత్కార్యానికి పూన్నుకున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకా, తిరుమలాయ పల్లె ప్రజలకు మంగళ శాసనాలు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ త్రిదండి చిన్న జీయర్‌స్వామి పాదస్పర్శతో తిరుమలాయ పల్లె గ్రామ పావనం అయింది. సీఎం కేసిఆర్ దయవల్ల తెలంగాణలోని దేవాలయాలు అన్నీ పూర్వ వైభవాన్ని సంతరించుకున్నాయి. నాంచారి మడూరు, సన్నూరు, పాలకుర్తి, బ్రమ్మెర, వాల్మీడీ తదితర గ్రామాలలో గుడులన్నింటికి పూర్వ వైభవం తెస్తున్నారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ప్రతిష్టాపన కార్యక్రమం అత్యంత గొప్పగా జరిగింది. జీయర్ స్వామి వారు హాజరు కావడం మా అదృష్టం ఈ గ్రామ ప్రజలు చేసుకున్న పుణ్యం, గ్రామ ప్రజలంతా ఐక్యంగా, మనిషికి కొన్ని డబ్బులు వేసుకొని కలిసి కట్టుగా ఈ ఆలయాన్ని నిర్మించుకున్నారు. నేను ప్రభుత్వం నుండి 50లక్షల వరకు మంజూరు చేయించామన్నారు. మరో 50లక్షల నిధులు ఇవ్వడానికి సిద్దంగా ఉన్నానని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రతినిధులు, ప్రముఖులు, ప్రజలు, చుట్టు ముట్టు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.





# రేవంత్‌రెడ్డి నీకు దమ్ముంటే రా చూసుకుందాం

## రాజ్యాంగబద్దంగానే బిఆర్‌ఎస్‌లో చేరాను

## భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి

**భూపాలపల్లి, మార్చి01, ప్రభాతవార్త**

తనపై తన కుటుంబంపై ఆరోపణలు చేస్తున్న రేవంత్‌రెడ్డికి దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి సవాల్ విసిరారు. పట్టణంలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజకీయంగా అధికార పక్షంపై ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేయటం సహజమని, వ్యక్తిగత దూషణలకు వెళ్లి రాజకీయంలో కుటుంబాలను వ్యక్తిగత విషయాలను పొందుపరుస్తూ మాట్లాడటం సబబు కాదన్నారు. ఎంఎల్ఎగా గెలవక ముందే చిట్యాల మండలంలోని గిద్దెముత్తారంలో చట్టబద్దంగా భూములను కొనుగోలు చేయటం జరిగిందని, చిట్యాల మండలం వరికోల్‌పల్లి, కుమ్మరిపల్లి గ్రామాల్లో భూమిని కబ్జా చేసినట్లు రుజువు చేయాలని డిమాండ్ చేశారు. నేను, నాభార్య, కొడుకు ముగ్గురం కూడా ఓట్లు వేసిన ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి ముందుకు సాగటం జరుగుతుందని అన్నారు. నియోజక వర్గంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. భూపాలపల్లి గ్రామం నుండి నేడు జిల్లా కేంద్రంగా అభివృద్ధి చెందిందని అన్నారు. రాజకీయంగా విమర్శలు చేయాలే తప్ప రెచ్చగొట్టే విధంగా విద్వేషపూరిత మాటలు మనో భావాలు దెబ్బతీసే విధంగా కొన్ని సంఘటనలను చోటు చేసుకోవటం సహజమని అన్నారు. మా కార్యకర్తలు మిమ్మల్ని అడ్డుకోవాలని కాని, మీ సభని పక్కదోవ పట్టించాలని ఎంత మాత్రం లేదని స్పష్టం చేశారు. ఎటువంటి చర్చకు అయినా తాను సిద్దంగా ఉన్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో బిఆర్‌ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# రామప్ప దేవాలయం అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలి



ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

**ములుగు, మార్చి 1, ప్రభాతవార్త :**

యునెస్కో గుర్తింపు పొందిన రామప్పలోని శివాలయం, గొల్లాల గుడి, భైరవ దేవాలయం అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభించాలని కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అధికారులను ఆదేశించారు. కలెక్టర్ చాంబర్‌లో పాలంపేట డెవలప్‌మెంట్ అథారిటీ టూరిజం శాఖ, సింగరేణి కాలరీస్ అధికారులతో రామప్ప అభివృద్ధిపై బుధవారం కలెక్టర్ సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామప్ప దేవాలయం పరిధిలోని భూములను పరిరక్షించాలని, యునెస్కో నిబంధనలు పాటించడంతో పాటు స్థానిక నిబంధనలను అమలు చేయాలని పేర్కొన్నారు. రామప్ప దేవాలయ పరిధిలోని గొల్లాల దేవాలయంకు కాంపౌండ్ వాల్ నిర్మించాలని, భైరవ దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రామప్పలోని హెలిప్యాడ్ ఏరియాలోని పార్కింగ్ స్థలం లో షాపులు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రామప్ప దేవాలయం ఉన్న పాలంపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రసిద్ధి పొందిన రామప్ప దేవాలయానికి అంతర్జాతీయ ఖ్యాతి రావడానికి కృషి చేసిన ప్రొఫెసర్ పాండురంగారావు, పాపారావు లను అయన అభినందించారు. రాష్ట జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వీరమల్ల ప్రకాశ్ మాట్లాడుతూ రామప్ప దేవాలయానికి ప్రతిరోజు వందల సంఖ్యలో భక్తులు వస్తున్నారని, వారికి రవాణ ఇబ్బందిగా ఉందని, హైదరాబాద్ నుండి హనుమకొండ నుండి ప్రతిరోజు ఉదయం, సాయంత్రం, బస్సు సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌ను కోరగ ఆయన స్పందించి వరంగల్ ఆర్టీసీ ఆర్ఎంతో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పిసా ్తమని తెలిపారు. ప్రొఫెసర్ పాండురంగారావు మాట్లాడుతూ పాలంపేట డెవలప్‌మెంట్ అథారిటీ కమిటీ అభివృద్ధి ప్రణాళిక పై హెరిటేజ్ ట్రస్టు ద్వారా చేస్తున్న కృషిని ఆయన వివరించారు. ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ జిఎం బి. శ్రీనివాస్ రావు, అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్, ఏఎస్ఐ సూపరిండెంట్ డా. స్మిత, ఎస్. కుమార్, ఇరిగేషన్ ఈఈ పి. వెంకట కృష్ణారావు, టూరిజం అధికారి శివాజి, ఏడి హెరిటేజ్, మల్లు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగునీటి కోరత లేకుండా చర్యలు తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్, మార్చి01, ప్రభాతవార్త:**

వేసవిలో త్రాగునీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయ భవన్‌లోని కలెక్టర్ చాంబర్‌లో సమ్మర్‌యాక్షన్‌ప్లాన్ పై మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలోని 36వార్డులో 9వేల కనెక్షన్లు ఇందగా కొత్తగా మరో 7వేల కనెక్షన్‌లు ఇవ్వడం జరిగిందన్నారు. త్రాగునీరు వృధాకాకుండా స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఆకస్మిక తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రతిరోజు ప్రజలకు సరఫరా చేయాల్సిన 135ఎల్‌బిసిడిలను కచ్చితంగా ఇవ్వాలన్నారు. పనిచేయని బోర్లను మరామత్తులు చేయించాలని, త్రాగునీరు అందని ప్రాంతాలకు ట్యాంకర్లతో నీటిని అందించాలని అన్నారు. ఈ సమీక్షలో మిషన్ భగీరథ ఈఈ సురేందర్, పబ్లిక్ వర్క్స ఈఈ రంజిత్, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, డిఈ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హరితహారం మొక్కలు అగ్గిపాలు

## అధికారుల నిర్లక్ష్యం అంటున్న పలువురు



**నల్లబెల్లి, మార్చి 1, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంతో రాష్ట్ర వ్యాప్తంగా 14.3 శాతం హరిత వనాలు పెరగడం హర్షనీయమని ఈ నేపథ్యంలో కొంత మంది అధికారుల నిర్లక్ష్యంతో హరితహారం మొక్కలు అగ్గిపాలు అయిన సంఘటన మండల కేంద్రంలోని స్మశానవాటిక సమీపంలోని చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని పెద్ద చెరువు సమీపంలో ఉన్న స్మశానవాటిక సమీపంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో హరితహారం మొక్కల పెంపకం సంబందిత శాఖ ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో చెత్తను తొలగించే క్రమంలో సంబందిత శాఖ అక్కడే నిప్పంటించడంతో హరితహారం మొక్కలు అగ్నికి ఆహుతై బూడిదగా మిగిలాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం లక్ష్య సాధన కోసం చేపట్టిన ఈ హరిత హారం కార్యక్రమానికి ఆటంకం పరిచే విధంగా ఈ సంఘటనలు ఉన్నాయని దీంతో లక్షల రూపాయల ప్రజాధనం వృదా అవుతుందని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబందిత శాఖ ఉన్నతాధికారులు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజాధనం వృదా కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి సంబందిత అధికారులపై చర్యలు తీసుకొని హరితహారం మొక్కలను కాపాడాలని పలువురు గ్రామస్తులు కోరారు.

# వైఎస్ఆర్ విగ్రహం కూల్చినవారిపై చర్యలు తీసుకోవాలి

**పాలకుర్తి, మార్చి1 ప్రభాతవార్త :**

పెద్దవంగర మండలం అవుతాపురం గ్రామంలో మాజీ సీఎం వైఎస్ఆర్ విగ్రహం కూల్చివేతదారులపై కఠినచర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి డిమాండ్ చేశారు. బుధవారం మండలకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో తీసుకవచ్చి దేశంలో అగ్రగామిగా తీర్చిదిద్దిన మహానేత డా.వైఎస్ఆర్ అని అన్నారు. రాజశేఖర రెడ్డి విగ్రహం తొలగించిన దుండగులపై చట్టరిత్యా చర్య తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, నాయకులు ఆదినారాయన బైకాని ఐలేష్, లావుద్య భాస్కర్, గాదెపాక భాస్కర్, గోనె మహేందర్ నారగానిఎల్లయ్య, బైరు భార్గవ్, బత్తిని అశోక్ పాల్గొన్నారు.